**ఆదర్శయోగి PN**
- పి.ఎస్.ఆర్. శర్మ

మొదటి ముద్రణ : 1982
రెండవ ముద్రణ : 2006
మూడవ ముద్రణ : డిసెంబర్, 2006

కాపీలు : 1,000

సర్వ హక్కులు రచయితవి

ప్రచురణ
**భృక్తరహిత తారక రాజ యోగ సమాచార కేంద్రము**
తాడేపల్లి.

లేజర్ టైప్ సెట్టింగ్ :
**శ్రీ గ్రాఫిక్స్**, విజయవాడ. సెల్ : 92464 77213.

ప్రింటెడ్ బై :
**సాయి హారిక**, విజయవాడ.

వెల : అమూల్యం

కాపీల కొరకు :
**1) P.S.R. SARMA**,
5-63, R.M.S. Colony,
Tadepalli, Guntur Dist., - 522 501.
**2) YOGA SCHOOL**, Piduguralla, Guntur Dist.,

# ఆదర్శయోగి PN

రచన :
**P.S.R. శర్మ**

ప్రచురణ
**భృక్తరహిత తారక రాజయోగ సమాచార కేంద్రము**
5-63, R.M.S. కాలనీ, తాడేపల్లి-522 501.
గుంటూరు జిల్లా. ఫోన్ : 08645-273740
సెల్ : 98495 30824

## ముందు మాట

మొదటిసారిగా శ్రీ PN గారి శతజయంతి సందర్భముగా 1982లో ఈ చిన్న పుస్తకాన్ని ప్రచురించడం జరిగినది. కాపీలు అయిపోయి చాలా కాలము అయినది. యోగా జర్నలు ప్రచురణ ఖర్చుతో సతమతమవుతూ ఈ పుస్తక ప్రచురణ పట్టించుకొనలేదు. ఆ ఖర్చు భరిస్తామని కొందరు ముందుకొచ్చారు. అందులో ముందుగా డి.డి. పంపిన వారు జ్యోతినగర్ యోగ కేంద్ర నిర్వాహకులు శ్రీ ఎం.రాజారావు గారు. వారి ఆర్థిక సహాయంతో ఈ ప్రచురణ జరిగినది. వారికి మా కృతజ్ఞతలు. రెండవ ముద్రణ కాపీలు అయిపోయి నందువలన మరి ఒకసారి ముద్రించవలసి వచ్చినది. ఇది మూడవ ముద్రణ. మాస్టర్ ఎం.బి.ఎస్.గారి శతజయంతి సందర్భంగా ఈ ప్రచురణ జరిగినది.

**పిడుగురాళ్ళ**

**యోగా స్కూలు.**

**2-12-2006** **- రచయిత**



C.V.V. (Journal).p65 Shreesai Graphics Finals 2

## ముందొక మాట

శ్రీ పోతరాజు నరసింహం పంతులుగారి శత జయంతి 13-10-82. వారు ఈ భృక్తరహిత తారక రాజయోగ మార్గములో ఒక ఆదర్శ ప్రాయమైన జీవితాన్ని గడిపారు. వారి యోగ జీవితము వ్రాసి ప్రచురిస్తే ఈ యోగసాధకులకు ఆదర్శప్రాయంగా ఉంటుందని తోచింది. అది నా శక్తికి మించిన పనే అయినా ప్రయత్నం చేద్దామనిపించింది. ఈ మిత్రుల ప్రోద్బలము కొంత ఊతమిచ్చింది. P.N. గారి డైరీలు, వీరు కుంభకోణములో సమావేశములకు హాజరైన కాలములో మాస్టరుగారి డైరీలు, నోట్సులు వారు అప్పుడప్పుడు నాతో స్వయముగా చెప్పగా నేను వ్రాసిపెట్టుకున్న సమాచారము, దగ్గర పెట్టుకొని ఒక రూపములో పెట్టాను. దానిని శ్రీ D.నారాయణ రావు గారికి చదివి వినిపించి కొన్ని మార్పులు చేర్పులు చేశాను. ఆ తర్వాత కూడా అది అసంపూర్తిగా నున్నట్లు తోచింది. నారాయణరావుగారు నన్ను మద్రాసు వెళ్ళి P.N. గారి సతీమణి శ్రీమతి సత్యమ్మ గారితో

మాట్లాడమన్నారు. మద్రాసు వచ్చి సత్యమ్మగారితో మాట్లాడి వారు చెప్పినవి గూడా అందులో చేర్చిన పిమ్మట గాని అది పూర్తయిన భావన నాకు కలుగలేదు. ఇరువది రోజులలో ఈ కార్యక్రమం అంతా పూర్తయింది. ఇది మామూలుగా నావల్ల అయ్యే పని గాకపోయినా మాస్టరుగారి అనుగ్రహమే ఇందుకు కారణము. ఎల్లప్పుడు వారి అనుగ్రహము కొరకు ప్రాకులాడు మనము ఇందుకొరకు ప్రత్యేకముగా కృతజ్ఞత వెల్లడించ నవసరము లేదు.

కోడంబాకము

**6-9-92** **P.S.R. శర్మ**

C.V.V. (Journal).p65 Shreesai Graphics Finals 3

# ఉపోద్ఘాతము

పోతరాజు నరసింహం పంతులుగారు ఒక మహా వ్యక్తి. ఆయన చాలాకాలము ఫిలాసఫీ అధ్యాపకుడుగా పనిచేసి, చివరికి ప్రిన్సిపాల్‌గా 1936లో (పూర్వపు మదరాసు రాష్ట్రము) ఉద్యోగ విరమణ చేసినారు. మద్రాసులో స్థిరపడినారు. Master C.V.V. గారిచే ప్రారంభింపబడిన భృక్తరహిత తారక రాజయోగమండలిలో 1914 సం॥లో ప్రవేశించి, చివరివరకు (1967) వారు ఆ యోగసాధనలోనే జీవించినారు. వారు మేధావులు. భారతీయ తత్వశాస్త్రాన్ని పాశ్చాత్య తత్వశాస్త్రాన్ని కూడా కూలంకషముగా, విమర్శనాత్మకంగా పరిశీలించినవారు. వారి జీవితములో అనేక వొడిదుడుకులు కలవు. మొదట వారు ఆస్తికులు. తరువాత తరువాత నాస్తికులయిరి. తరువాత మాస్టరుగారి శిష్యులుగా వారు యోగసాధకులైరి. మాస్టరుగారి యోగ ప్రభావమును గుర్తించి, మాస్టరుగారికి మిక్కిలి చేరువై, భక్తులుగా మారిరి. మాస్టరుగారు వున్నంత కాలము వారు వారి వ్యక్తిత్వమును గూడా పూర్తిగా విస్మరించి, వైష్ణవ సాంప్రదాయ శరణాగత తత్వమును అవలంభించిరి. తరువాత కొంత కాలమునకు గాని యోగ సిద్ధాంతమునకు అట్టి పూర్ణ శరణాగతి విరుద్ధమన్న భావన యేర్పడి తనలో



C.V.V. (Journal).p65 Shreesai Graphics Finals 4

వున్న "మాస్టరు" గారిని గుర్తించి స్వంత ప్రజ్ఞను వుపయోగించుకొని తాను చేసెడి యోగము యొక్క సిద్ధాంతములను పరిశీలించి అన్వయించుకొని తాను వొక పూర్ణయోగిగా మారి యోగతత్వమును గూర్చి వ్రాసి, ఒక పూర్ణయోగిగా జీవితాంతము వరకు నిలచినారు. గురుశిష్య సంబంధము వలన యేర్పడ్డ భక్తి భావశృంఖముల నుండి గూడా విముక్తి చెంది యోగకర్తయై నిలచినారు. నిజముగా యోగసాధనలో భక్తిభావము, గురువు యందు ప్రేమ అనేవి ప్రథమ దశలో పనికి వచ్చునేగాని పూర్ణత్వమునకు అట్టివి మార్గములు కావు. తనంతవానినిగా తన శిష్యులను తయారు చేయుదునని మాస్టరుగారు అన్న మాటలోని భావము మాస్టరుగారి నిర్యాణానంతరము కొంత కాలమునకు గాని వారికి తోచలేదు. కారణము వారు మాస్టరుగారి యొక్క ఆంతరంగిక శిష్యులలో వొకరు కావటమే. ఆ అతి సన్నిహితము వల్ల వ్యక్తి ఆరాధన అనునది యెక్కువ ప్రాముఖ్యము తీసుకొన్నది. క్రమతఃకాని వ్యక్తిత్వము యొక్క, పూర్ణత్వము యొక్క ఆవశ్యకత వారికి స్ఫురించలేదు. 1922 నుండి, వొక పన్నెండు సంవత్సరముల కాలము వారు కూడా మిగతా శిష్యులవలెనే మాస్టరుగారు తిరిగి మనుష్య రూపమున వత్తురనే యెదురు చూచినారు. తరువాత గాని అటువంటి విషయము యోగశాస్త్ర విరుద్ధమని వారికి

తట్టలేదు. తిరిగి వారిలోని ప్రజ్ఞ విజృంభించినది. యోగ విధానము గురించి, యోగ లక్ష్యమును గురించి అవతార తత్వమును గురించి పరిణామ విధానము గురించి స్త్రీ–పురుష దేహాదుల గురించి వారు వారి సహజశైలిలో సూక్ష్మ పరిశీలనా ప్రజ్ఞతో విమర్శనాత్మక దృష్టితో అనేక వ్యాసములను, పుస్తకములను రచించి ప్రజలకు అందజేసిరి. యోగసాధకులందరికీ, తత్వజ్ఞులందరికీ అవి యెంతయో ప్రయోజనకరములయినవి. వారు వున్నంతకాలము మదరాసు కోడంబాకంలోని వారి యిల్లు యోగసాధకులకు కూడలి అయినది. నిజానికి వారితో వుండుటయు, మాటలాడుటయు గూడా యోగసాధనమే. వారేమియు వారిలో యోగశక్తులు వున్నట్లు చెప్పుకొనలేదు గాని వారిలో యోగక్తులువున్న మాటమటుకు యదార్థము. దీక్షగా 50 సంవత్సరములు చిత్తశుద్ధితో దృఢ నిశ్చయముతో సాధన చేసిన వారిలో, యోగశక్తులుండుట ఆశ్చర్యపడవలసిన విషయము కాదు, అవి లేకుండుటయే విచిత్రము. వారికి "మాస్టరు" గారు స్వచ్ఛంద మరణము యిచ్చినారని ప్రతీతి. ఆపరేషను వల్ల కాలుపోయిన పిదప అవిటి బ్రతుకు మీద విసుగు చెంది వారే మృత్యువును కోరిరి. అట్లు కోరిన పిదపనే తనువు చాలించిరి. యీ సంగతి యీ యోగసాధకులందరికీ తెలియును. P.N. గారిలోని విశేషమేమిటంటే ఆయన



C.V.V. (Journal).p65 Shreesai Graphics Finals 5

భావానికి–భాషకు, భాషకు–చేతకు, తేడా తెలియని వ్యక్తి. తనకు నమ్మకములేని దానిని తాను యితరులకు చెప్పెడి వారు కాదు. తాను ఆచరించని ధర్మాన్ని యితరులకు బోధించలేదు. ఆయనది ఆచరణలో పెట్టిన ఆధ్యాత్మికతయే ఏ విషయమందు కూడా ఆయన యెట్టి ప్రమేయము పెట్టుకొనే వారు కాదు. తనకు వున్న దానిలో తాను సర్దుకొనగా మిగిలిన దానిలో తనకు తోచిన సహాయము యితరులకు చేసెడివారు. అది కూడా రహస్యముగానే. నిరాడంబరుడు, మితభాషి. యెట్టి పాండిత్య ప్రకర్ష చూపెట్టెడివారు కాదు. సమదృష్టి కలవారు. వ్యసన రహితులు. యెల్లప్పుడునూ బ్రహ్మతత్వమును గురించి విచారించెడివారు. యోగగోష్ఠులతోనే కాలము గడిపినారు. ఒకమాట చెప్పాలంటే ఆయన వుద్యోగకాలాన్ని మినహాయిస్తే మిగతా కాలమంతా, యోగానికే అంకితము చేశారు. పుట్టిన యిద్దరు కుమార్తెలు పోయినా బాధలు యెన్ని వచ్చినా దృఢ సంకల్పముతో యోగానుష్టానమును నడిపి జీవితమును సార్థకము చేసుకొన్నారు. ఒక రకంగా ఆయన యోగులందరికీ ఆదర్శయోగి. ఆయన చెప్పినది విన్నా, వ్రాసింది చదివినా ఆయన చేసినట్లు యోగము చేసినా ఆయన నడిచినట్లు ప్రపంచములో నడిచినా అది యోగపూర్ణతకీ, పూర్ణత్వసిద్ధికే దారితీస్తుంది.

**D. నారాయణరావు**

# వ్యక్తిగత విషయము - బాల్యము

శ్రీ పోతరాజు నరసింహం పంతులుగారు విజయ నగరములో జన్మించారు. వారి తండ్రి విజయ నగరము కలెక్టరు ఆఫీసులో పనిచేస్తుండేవారు. తల్లి వారు జన్మించిన పదకొండవ రోజున గతించగా తండ్రి అయిదవ ఏట గతించారు. నిస్సంతుగా ఉన్న తల్లి మేనత్త వారిని సాకి చదువు చెప్పించి పెద్ద చేశారు. వారి విద్యాభ్యాసము విజయనగరము, విశాఖపట్టణము, మద్రాసులలో జరిగింది. వారి చదువు అంతను స్కాలరుషిప్పులతోనే సాగింది. వారు బి.ఏ.లోను, ఎం.ఏ.లోను బంగారు పతాకాన్ని పొందారు. చిన్నతనము నుండి వేదాంత విషయాలమీద ఆసక్తికల వారయి నందువల్ల ఫిలాసఫీలో ఎం.ఎ. చేశారు. మొదట కొంతకాలము అనిబిసెంటు కాలేజీలో పనిచేసినా తరువాత, ఆ రోజులలో వున్న మద్రాసు ఎడ్యుకేషనల్ సర్వీస్‌కు సెలక్టయి ప్రభుత్వ కళాశాలలో లెక్చరరుగా చేరారు. భారత రాష్ట్రపతిగా పనిచేసిన డా॥ ఎస్.రాధాకృష్ణన్ వారి సహోద్యోగి. అనిబిసెంటు కళాశాలలో పనిచేస్తున్న రోజులలో వారు థియొసాఫికల్ సొసైటీ వైపు ఆకర్షితులయి అందు సభ్యత్వము స్వీకరించి, ఆంతరంగిక సభ్యులయినారు. ఆ సొసైటీలో, జరుగగలవని చెప్పినవి ఏవీ జరుగనందుకు కోపించి



C.V.V. (Journal).p65 Shreesai Graphics Finals 6

సభ్యత్వము మానుటయేకాక ఆస్తికత్వముపై ఒక విధమయిన నిరాసక్తత ఏర్పడింది. అది వారి నాస్తికత్వము వైపు మరల్పు సూచనలు గానవచ్చినవి. ఆ రోజులలో యస్.నారాయణ అయ్యరు అను ఫొటోగ్రాఫరు P.N. గారి ఇంటి సమీపములో నుండువారు. ఆయనకు ఒక ఫొటో స్టూడియో గలదు.

నారాయణయ్యరు గారితో P.N. గారికి పరిచయము గలిగింది. సాయంత్రంవేళ వారు ఫొటోస్టూడియోలో సమావేశము అవుతుండేవారు. ఫిలాసఫీ లెక్చరరుగా పనిచేస్తున్న శ్రీ పోతరాజు నరసింహము పంతులు గారంటే ఆ రోజుల్లో మంచి పేరు ప్రఖ్యాతులుండేవి. వారు వ్రాసిన వేదాంత వ్యాసములు లండన్‌లోని ప్రముఖ ఆంగ్ల పత్రికలలో ప్రచురింపబడు చుండెడివి. వారు Manleo అనే పేరుమీద ఆ వ్యాసాలు వ్రాస్తూండేవారు. అంతటి పేరు ప్రఖ్యాతులు గడించిన పంతులుగారు నాస్తికులుగా మారు ప్రమాదమును నారాయణయ్యరు గారు పసికట్టారు. చాలా బాధపడి, వారి మనసు మళ్ళింప ప్రయత్నించ నారంభించారు. అప్పటికి శ్రీ నారాయణ అయ్యరుగారు మాస్టరు సి.వి.వి.గారిచే ప్రారంభించబడిన భృక్తరహిత తారక రాజయోగ సభ్యులు, అయినప్పటికి దానిని గురించి వివరించి పి.ఎన్.గారిని కూడా అందు సభ్యులు చేయు నవకాశము లేదు.

కారణమేమన, మాస్టరు సి.వి.వి.గారు, ఈ యోగాన్ని గురించి ఎవరితోటి చర్చించవలదని, చేస్తున్న సాధన ఏమిటో నీ ప్రక్క ఇంటివారికి గూడా తెలియ నవసరము లేదని, ఎవరయినా దీనిని గూర్చి చర్చించదలచిన, వారిని తమ వద్దకు పంపమని ఆదేశించారు. అందువల్ల నారాయణయ్యరు గారు పి.ఎన్.గారికి ఈ యోగ విషయాలేమి చెప్పునవకాశము లేకపోయినది. అందువలన పి.ఎన్. గారితో "కుంభకోణములో ఒక యోగి ఉన్నారు. వారు సృష్టి, స్థితి, లయములలో మార్పు తెచ్చి మానవునికి మరణ రాహిత్య స్థితిని కల్పింప ప్రయత్నిస్తున్నారు, వారిని చూచి రా గూడదా" అన్నారు. అందుకు పి.ఎన్.గారు నవ్వి పంచ భూతములచే నిర్మింపబడి, కొంతకాలము నివాసము కొరకై మనకు ఇవ్వబడిన ఈ శరీరము ఏనాటికైనా నశించి తీరవలసిందే, సందేహము లేదు. కాకపోతే కొందరు యోగులు తమ అసాధారణ సాధన వలన తమ జీవితకాలము పొడిగించు కొనగల్గుచున్నారు గాని మృత్యువును జయింపలేకున్నారు, అన్నారు. నారాయణయ్యరు "వారు యోగులు మీరు వేదాంతులు చూచి వచ్చిన నష్టములేదు గదా అన్నారు."



C.V.V. (Journal).p65 Shreesai Graphics Finals 7

# మాస్టరుగారి పరిచయము

1914వ సంవత్సరము జనవరి ఒకటవ తారీఖున తన మానసిక స్థితిని సూచిస్తూ P.N. గారు తమ డైరీలో ఈ విధంగా వ్రాసుకొన్నారు.

"నూతన సంవత్సరము చాలా నిరాశాజనకంగా ఉంది. నిస్పృహ తప్ప ఏమీ కనిపించడము లేదు. భగవంతుడు ఈ పరిస్థితిని మార్చి నేను మానవాళికి ఎక్కువ సేవ చేయగల అవకాశాన్ని కల్పిస్తాడని ఆశిస్తాను" నారాయణయ్యరుగారు P.N. గారి విషయము ముందే మాస్టరుగారికి వ్రాసి వారి అనుమతి పొంది, వారు నిర్ణయించిన ప్రకారము P.N.గారిని తీసికొని 29-1-1914 రాత్రి బయలుదేరి కుంభకోణము వెళ్ళారు. తెల్లవారేసరికి కుంభకోణము చేరారు. ఏడుగంటలకు మాస్టరుగారి ఇంటికి వెళ్ళారు. కొన్ని లక్షల ఆస్తికి వారసులుగా దత్తు వచ్చిన మాస్టరుగారికి చివరకు ఒక తోట చిన్న యిల్లు మిగిలాయి. రైల్వే కాంట్రాక్టులు చేసి, ఆస్తి హరించుకుపోయింది. బంగారం పట్టితే మట్టి అయింది. P.N. గారు పోతున్నది ఒక యోగి వద్దకు అనుకొన్నారు. యోగి అంటే గడ్డాలు, మీసాలు, కాషాయవస్త్రాలతో ఉంటారనుకొన్నారు. కాని బంగారు రంగు మేని చాయతో పట్టుదోవతి కట్టుకుని కళ్ళలో

కరుణరసం తొణికిసలాడుతూ, చూడగానే నమస్కరించాలనిపించే సాధారణ దుస్తులలో ఉన్న మాస్టరుగారిని చూపించి, వారే యోగి, అన్నారు నారాయణయ్యరు. మరో విధంగా ఊహించుకొన్న P.N. గారు వారిని చూచి నిర్ఘాంతపోయారు. పరిచయాలు అయిన తరువాత మీరు వేదాంతి గదా మీకు కావలసిందేమిటి అని అడిగారు మాస్టరు గారు P.N. గారిని.

## యోగ పరిచయము

ఆ ప్రశ్నకు P.N. గారు తయారుగా లేరు. తెప్పరిల్లి "త్రికాలజ్ఞానం" అన్నారు.

"విధి ప్రేరితమయిన ఈ సృష్టి కొన్ని కొన్ని నియమాల పరిధిలో సాగిపోతున్నది. ఈ మానవులంతా తమ ప్రయత్నం లేకుండా ఒక అజ్ఞాతశక్తి చేతిలో కీలుబొమ్మలుగా ఆడింపబడు తున్నారు. ఈ పరిస్థితులలో నీ త్రికాలజ్ఞానం నీకు ఎందుకు ఉపయోగపడుతుంది. ఒకవేళ నీవు దానిని పొందినా అది నీకు మనస్తాపాన్నే కల్గిస్తుంది కాని మరెందుకు ఉపయోగించదు. నీకు ప్రాణాధికమైన వ్యక్తి కొద్దిరోజులలో దూరమవుతాడని త్రికాలజ్ఞానము వలన తెలిసినప్పుడు నీవు దానిని నివారణ చేయగలవా? లేదు. కనుక కావలసింది త్రికాలజ్ఞానము కాదు, స్థిరత్వము.



C.V.V. (Journal).p65 Shreesai Graphics Finals 8

కొనసాగుతున్న సృష్టితో సాగిపోతూనే, ఒక స్థిరత్వము, పూర్ణత్వము, ఏర్పరచుకొని, పూర్ణప్రజ్ఞతో, పూర్ణస్వాతంత్ర్యముతో, మృత్యంజయులుగా, అమృతత్వమును పొందుటయే, మనకు ధ్యేయం కావాలి. దాని కొరకే మేము ఈ యోగసాధన చేయుచున్నాము. నీకు అంగీకారమయితే నీవు కూడా ఇందులో చేరి మాకు సహకరించవచ్చును" అన్నారు.

ఇది ఒక నూతన మార్గము, మృత్యువును జయించుటకు ప్రయత్నించుట ఇది మొదటి పర్యాయము కాదు. తగిన విధముగా సృష్టి తయారయి లేనందున పూర్వకాలములో చేసిన ప్రయత్నాలు ఫలించలేదు. ఇది సమయము గనుక నేను ఇపుడు మరల ప్రయత్నము చేయుచున్నాను. దీని పర్యవసానము యావత్ సృష్టికి స్థిరత్వము గల్గించడము. స్వతంత్ర మానవ జీవితానికి కావలసిన పరికరాలు ఈ మానవ శరీరములోనే ఉన్నవి. వాటిని గ్రహించి పని చేయించి మానవునిలో ఒక పూర్ణ రూపము నిర్మించడము మా లక్ష్యం. ప్రస్తుతము మానవునిలో నున్నది మాయా కేంద్రము గల కుండలిని, గనుక అందుండి మాయామయ మయిన సృష్టి జనించి స్థిరత్వము లేక నశించుచున్నది. ఆ కేంద్ర మందు (Truth) సత్యమును ప్రతిష్ఠించిన, సృష్టి అంతా Truth Centre Product అవుతుంది. ప్రస్తుతము ఆది నుండి ఇచటకు అనంత ప్రాణప్రవాహమునకు సరియైన మార్గము

లేదు. అట్లే పూర్ణజ్ఞానమునకు కావలసిన నాడీ కేంద్ర పరిస్థితులు ఈ దేహమున లేవు. సుషుమ్న సరిగా ఏర్పడలేఏదు. పూర్ణ ప్రజ్ఞస్థితి పొందుటకు అవసరమైన మార్పులను ఈ దేహములో మనము ఏర్పరచుకొనవలెను. బయట నుండి శ్వాసద్వారా మనము ప్రాణమును పొందుచున్నాము. ఈ ప్రాణశక్తి పరిమితముగా మనకు గ్రహముల నుండి వచ్చుచున్నది. ఆ విధముగా కాక మనమే బ్రహ్మము నుండి నేరుగా ప్రాణశక్తిని అనంతముగా ఎందుకు పొందగూడదు. లేక మనలోనే ఉన్న అనంత ప్రాణ నిక్షేపమును కనుగొని ఎందుకు దానిని ప్రజ్వలింపజేయగూడదు. ఈ జన్మ పరంపరలకు ఈ లోప భూయిష్టమైన సృష్టి విధానమే కారణము. దానిని మార్చని యెడల ఈ లోపము ఇటులనే కొనసాగును. ఈ లోప భూయిష్టమైన సృష్టి విధానమే పూర్ణ, శుద్ధ, ఆది, బ్రహ్మ యొక్క సంకల్పము అనడానికి వీలు లేదు. లోపరహిత, పూర్ణ బ్రహ్మత్వ, తత్వ మానవ సృష్టియే ఆది యొక్క సంకల్పము. అదే దాని “వ్యూ” అదే నా “వ్యూ” (View). ఆ “వ్యూ”నే ఇప్పుడు ఇక్కడ పని చేయించాలి. సాధించాలి. అంగీకారమయితే నిన్ను “ఇన్షియేట్” చేస్తాను. నీవు కూడా మిగిలిన మీడియముల మాదిరి “ప్రాక్టీస్” చేసుకొనవచ్చును, అన్నారు మాస్టరుగారు.



C.V.V. (Journal).p65    Shreesai Graphics    Finals    9

నిజానికి మాస్టరుగారు తమను తాము మొదటి మీడియముగా వ్రాసుకొన్నారు. M.T.A. అను సాంకేతిక అక్షరములను “మాస్టరు” అన్నారు మొదట. తరువాత తరువాత “మాస్టరు C.V.V." ని మాస్టరుగా వ్యవహరించి పై స్థితిలో నున్న మాస్టరుగా "M.T.A."ను ఉదహరించారు. “మాస్టరు C.V.V."ని ఫిజికల్ మాస్టరుగాను పై స్థితిలోనుండి నిర్వహణ కార్యక్రమమును నడిపించుచున్న వారిని “మాస్టరు M.T.A." గాను వ్యవహరించారు. ఈ యోగసాధన ద్విముఖంగా జరిగేది. ఒకటి “హీలింగ్” Healing అనగా రోగనివారణ విధానము. రెండవది “మౌల్డింగ్” అనగా యోగమార్గములో మీడియముల చేత “కోర్సు”లనేవి చేయించి యోగ శక్తులను యోగ పరిణామములను స్థూల సూక్ష్మ దేహాదులలో కలుగజేసెడి విధానము.

## ఇనిషియేషన్

ఈ నూతన యోగము P.N.గారిని బాగా ఆకర్షించింది. తాను ఈ యోగములో చేరి మాస్టరు C.V.V. గారికి సహకరించి ఈ నూతన మానవ సృష్టిలో తాను గూడా పాలు పంచుకొన దలచుకొన్నారు. వెంటనే అంగీకరించగా మాస్టరు గారు P.N. గారిని ఇనిషియేట్ చేసి ప్రాక్టీసు చేసుకొమ్మన్నారు.

ఈ యోగమార్గంలో "ఇనిషియేషను" అన్న దానికి ప్రాక్టీస్ అన్నదానికి ప్రత్యేకమైన అర్థాలున్నవి. వాటిని మాస్టరుగారు స్వయంగా తయారు చేసుకొన్న నోట్సులో వ్రాసి వున్నారు. ప్రతి మానవునికి ఒక "కుండలిని" అనేది ఉన్నది. అది వెన్నెముక చివరి భాగము నందు క్రింది వైపున ఉన్నది. ఇది సూక్ష్మరూపములో ఉంటుంది. దీనినే కొందరు "సర్పెంటు పవర్" అంటారు. ఇది నిద్రాణమై ఉంటుందని కూడా అంటారు. ఈ నిదురించుచున్న కుండలిని శక్తిని మేల్కొల్పుటకు కొన్ని మార్గములున్నవి. వీటిని పతంజలి మహర్షి తమ యోగ సూత్రాలలో వివరించారు. ఈ కుండలినిని మూడున్నర చుట్లు చుట్టుకొని ఉన్న సర్పాకృతిని పోలి ఉందన్నారు. మాస్టరుగారు తమ యోగా నోట్సులో ఈ కుండలిని ఉత్పత్తిని గురించి చాలా విశదముగా వ్రాశారు. ఒక అణువు సృష్టిలోకి వచ్చి, ధాతు, వృక్ష, జంతు వర్గముల పరిణామము పొంది మానవ జన్మమునకు వచ్చి, మానవ జన్మలో ఇప్పటికి ప్రాప్తించిన పరిణామును గూడా సంతరించుకొన్న స్థితినే కుండలిని అన్నారు. ఈ మానవ వర్గము పూర్తిగా పరిణామము చెందిన కుండలినీలోని నాల్గవ చుట్టగా పూర్తి అగును. అంటే ఫోర్తు కుండలిని యాక్టివిటి గూడా పూర్తి అగును. ఈ కుండలిని అనేది ఎట్లా ఏర్పడు



C.V.V. (Journal).p65 Shreesai Graphics Finals 10

తుంది అంటే– ఒక శుక్ల బిందువు పురుషుని నుండి ఉత్పన్నమయి స్త్రీ గర్భమున చేరి, అచట శిశురూపమును దాల్చి, బయటకు వచ్చుచున్నది. ఆ బిందువులో నుండే, శిశురూపము ఏర్పడుచున్నది. బిందువు గర్భ ప్రవేశానంతరము తొమ్మిది నెలల పది రోజులకు గర్భము నుండి బయటకు వచ్చుచున్నది. ఆ శిశు రూప నిర్మాణమునకు కావలసిన పదార్థమంతయు ఆ బిందువులోనే ఉన్నది. అనగా బిందువులోని ఒక స్థానము ఆ బిందువులోని పదార్థముతో శిశురూప నిర్మాణక్రియ ప్రారంభించును. శిశురూప నిర్మాణము పూర్తయిన పిదప ఆ బిందువులోని ఒక సూక్ష్మస్థానము ఖాళీగా ఉండును. అనగా పదార్థమంతయు అయిపోయిన పిదప "ఏ జాగా" అయితే ఖాళీగా ఉండునో అదియే "కుండలిని" The most shrinked form, అనగా బాగా కుదించబడిన స్థలము. ఆ కుండలిని యందు "సృష్టి" ఏదియును ప్రవేశింపలేదు. అనగా Bore చేయలేదు. అనగా దాని యందలి రహస్యములను గ్రహించుట గాని ఏవిధమైన ఆజ్ఞలను అందు ప్రవేశపెట్టుట గాని చేయలేదు. ఒక విధముగా శరీర నిర్మాణమునకు అవసరమైన వత్తిడి తారతమ్యములను ఈ కుండలినియే ఇచ్చుచున్నది. ఈ కుండలిని యొక్క కేంద్రము శూన్యము.

ఎంత దూరము వెళ్ళినను అది శూన్యముగనే ఉండును. అనగా అందులో ట్రిక్ సెంటరు ఉన్నది. ఆ సెంటరు నుండి ఏర్పడు సృష్టి కూడా ట్రిక్ సెంటరు ప్రొడక్షనే. ఒక రకముగా దీనిని మాయ అన్నారు. ఈ మాయాకేంద్రముగాక "సత్య" కేంద్రము సృష్టిని కొనసాగించుట ఈ నూతన యోగ మార్గము. ఈ "ట్రూత్ సెంటరు" ద్వారా నూతన సృష్టి చేసి మానవ వర్గమునకు పూర్ణత్వమును గల్గించుట ఆదిబ్రహ్మ యొక్క సంకల్పము. అనగా "ఆరిజన్ వ్యూ" (Origin View) ఆ ఆరిజిన్ యొక్క స్థూలరూపమే మాస్టరుగారు. అందువలన దానిని "మాస్టర్సు వ్యూ" అన్నారు. ఈ "వ్యూ"ను ఆత్మశక్తిచే కుండలిని సెంటరులో ప్రవేశపెట్టడాన్ని "ఇనిసియేషన్" అన్నారు.

అది జరిగిన పిదప కుండలిని యందు మార్పు వచ్చును. కుండలిని కొన్ని ప్రకంపనల ద్వారా తనలోని శక్తిని బయటకు పంపివేయును. వెనుకటి సృష్టి విధానములోని "విషయ"ములన్నిటిని ఆ విధముగా కుండలినిలో నుండి ప్రకంపనల (Vibrations) ద్వారా బయటకు పంపబడు చున్నప్పుడు కుండలినిలోని "మాస్టర్సు వ్యూ" ట్రూత్ సెంటరుగా ఉండి క్రమముగా కుండలిని అంతా ఆక్రమించును. ఒకవైపు కుండలిని నుండి గత సృష్టి



C.V.V. (Journal).p65 Shreesai Graphics Finals 11

విధానములోని విషయ బహిష్కరణ, రెండవ వైపు సత్య పదార్థ విస్తీకరణ జరుగును. అనగా Throwing out in way of Vibrations and filling up of the Kundalini with Master's view. ఈ విధానమును ప్రాక్టీసు అన్నారు.

ఈ యోగసాధకులెవ్వరు సమాజమునకు దూరముగా గాని వ్యతిరేకముగా గాని వ్యవహరించరాదు. గాయత్రి మంత్రము తప్ప మరి ఏ ఇతర బీజాక్షరములను జపించరాదు. మధ్య మాంసములను విసర్జించవలయును. సమాజ నీతికి భిన్నముగా వ్యవహరించరాదు. తమ ఉదరపోషణార్థము చేయు వృత్తిని మినహా ఏ ఇతర కార్యకలాపములందును పాల్గొనరాదు. ఇవి ఈ నూతన యోగ సాధకుల సామాన్య నియమములు. తమకు పూర్తి శరణాగతులయి చిత్తశుద్ధితోను, దృధ సంకల్పముతో ఈ యోగ మార్గమున సాధన చేసినవారిని తనంత వానిని చేస్తానన్నారు మాస్టరుగారు.

## "కోర్సులు" వాటి సాధన ఆవశ్యకత

ఈ యోగములో చేరిన వారిచేత మాస్టరుగారు "కోర్సులు" చేయించారు. "కోర్సులు" అంటే కొన్ని మాటలు లేక మాటల సముదాయము. వాటిని తనలో ఉచ్చరించి కొంతసేపు నిశ్శబ్దముగా ఉండి తన శరీరములో జరుగు

యోగ వర్కింగ్‌ను గమనించడాన్ని కోర్సులు చేయడము అంటారు. అవి "మంత్రము"ల లాంటివి. వాటికి ఉచ్చారణ ముఖ్యముగాని అర్థము గాదు. ఆ విధముగా ఉచ్చరించి నపుడు మాస్టరు కరుణ శరీరములో ప్రవేశించి సాధకుని సూక్ష్మ శరీరములో స్థిరత్వానికి కావలసిన మార్పులు చేస్తుంది. ఆ విధముగా జరుగుచున్న దానిని గమనించడమే కోర్సులు చేసేటప్పుడు సాధకుడు చేయవలసిన పని. ఆ సమయములో సాధకుడు దేనిమీద మనస్సు లగ్నము చేయక తన శరీరములోనే మనసును నిలిపి ఉంచాలి.

ఆ కోర్సులలో మొదట చేయవలసినది ప్రిపరేటరి కోర్సు. అనగా "మెర్చరి" నుండి "టి" కోర్సు వరకు. ఈ కోర్సు చేసినందువలన మాస్టరుగారి కరుణ సాధకుని కుండలినిలో ప్రవేశిస్తుంది. మానవ రూపము స్థిరపడడానికి కావలసిన మార్పులు చేస్తుంది. వెన్నెముకకు "టి" కోర్సుకు సంబంధం ఉంది. రెంటి యందును 84 భాగములున్నవి. వెన్నెముక మధ్య రంధ్రము చేసి క్రిందనున్న కుండలిని శక్తిని సహస్రారమునకు చేర్చటానికి ఈ కోర్సుల అవసరము ఎంతైనా ఉంది.

కోర్సుల అభ్యాసము వలన పరిపూర్ణమైన వెన్నెముక ఏర్పడుతుంది. దానిని బోర్ చేయగా సుషుమ్న ఏర్పడుతుంది. ఆ విధంగా సుషుమ్న ఏర్పడకపోతే క్రిందనున్న కుండలిని



C.V.V. (Journal).p65 Shreesai Graphics Finals 12

శక్తి పైకి పోవుటకు వీలు కలుగదు. కోర్సులలోనున్న మాటలు ఉచ్చరించగా వచ్చిన ప్రతి శబ్దానికి ప్రత్యేకమైన శక్తి ఉంటుంది. ఈ కోర్సుల అభ్యాసము వలన కుండలిని శక్తిలో కదలిక ఏర్పడుతుంది. అందువలన మామూలుగా వచ్చే మత్తు రాదు. ఆ కుండలిని శక్తి ఊర్థ్వ ముఖముగా పోయి సహస్రారానికి చేరి మరల క్రిందికి కుండలినిలోకి వస్తుంది. ఈ విధముగా కుండలినిలో బయలుదేరి సహస్రారమునకు చేరి మరల కుండలినిలో ప్రవేశిస్తూ సూక్ష్మశరీరములో జరుగవలసిన మార్పులను చేస్తుంది. ఈ మార్పులు స్థూల శరీరములో కన్పించవు. అవి సూక్ష్మ శరీరమునకు మాత్రమే పరిమితములు. కుండలిని నుండి ఈ శక్తి సుషుమ్న ద్వారా "హితు"కు చేరుతుంది. అక్కడ భౌతిక ప్రజ్ఞలోనే దేహ నిర్మాణ కార్యక్రమమును గూర్చి తెలియజేసి ఆ విధముగా కావలసిన మార్పులను అక్కడ నుండి ఆజ్ఞాపిస్తుంది. అక్కడ నుండి అనంత ప్రాణశక్తిని కుండలినికి అందిస్తున్న మాస్టరుగారితో లింక్ ఏర్పరుస్తుంది. ఈ ప్రయాణంలో సుషుమ్నలో ఉన్న అంతర్భాగాలు ఏమైనా దెబ్బతింటే వాటిని అదే బాగు చేసుకొంటుంది. హితులో ఒక రంధ్రము చేసి సహస్రా రములో ప్రవేశించి సహస్రారములో అంతర్నిర్మాణము ప్రారంభిస్తుంది. కుండలిని యోగ శరీర నిర్మాణానికి కావలసిన శక్తినిస్తుంది. సహస్రారములో ఆల్బిట్‌ను

నిర్మిస్తుంది. ఈ విధంగా శరీరములో ప్లేనులను నిర్మించి సాధకుని కుండలినిని మాస్టర్సు వ్యూతో నింపి సాధకునిలో మాస్టరుగారికి శాశ్వత స్థానాన్ని ఏర్పరుస్తుంది. అనగా సాధకుని మాస్టరుగా మారుస్తుంది. ఆది పరబ్రహ్మయగు మాస్టరుగారు సగుణములో ఒక స్థితి ఏర్పాటు చేసుకొననిదే సగుణములో నిర్గుణత్వమును నిలుపలేరు. అందువలన మాస్టరుగారు బ్రహ్మరంధ్రము ప్రక్కన సహస్రారములో ఆల్బిట్ అను స్వతంత్ర స్థితిని ఏర్పాటుచేసి మూలాధారములోని కుండలిని శక్తిని ఆజ్ఞాపించి నూతన దేహ నిర్మాణము సాగిస్తారు. ఈ మార్పులన్నియు జరుగనిదే సాధకునికి యోగమార్గమున అభివృద్ధి లేదు. కోర్సుల అభ్యాసము వలన ఈ మార్పులన్నియు జరుగును. కోర్సులలోని మాటల ఉచ్చారణ వలన ఏర్పడిన శబ్ద తరంగాల వల్ల సాధకుని శరీరములో యోగా వర్కింగ్ ప్రారంభమవుతుంది.

## యోగాభ్యాసము

P.N.గారిని ఇనిషియేట్ చేసి మాస్టరుగారు ఆయనను అక్కడే మూడు పూటలు ఉండి పొమ్మన్నారు. నారాయణయ్యరు గారి ననుసరించి సాధన చేసుకోమన్నారు. తిరిగి మద్రాసు వచ్చారు. రోజూ P.N.గారు నారాయణయ్యరు గారింటికి వెళ్ళి సాధన చేస్తుండేవారు. ఎప్పటికప్పుడు వైరాగ్యంతో ఎటైనా, దేశాలమీదకు వెళ్ళి పోతారేమోనని



C.V.V. (Journal).p65 Shreesai Graphics Finals 13

భయపడే కుటుంబ సభ్యులు P.N. గారిలో వచ్చిన ఈ మార్పుకు ఎంతో సంతోషించారు.

P.N.గారికి మొదట ఇచ్చిన ప్రార్థన. “మాస్టర్ M.T.A. అండ్ C.V.V. నమస్కారము మేక్ మి ఫిట్ టు ఫైండవుట్ ది డెల్యూడింగ్ ఒన్ అండ్ లిబరేట్ మి టు ఎటైన్ ఇన్డిపెన్డెన్సి ఇన్ మై లైఫ్.”

ఈ ప్రార్థనానంతరము రోజుకు ఒక పేరు చొప్పున మెర్చరి కోర్సు చేయమన్నారు. ఆ విధంగా ఫిబ్రవరి మార్చి నెలలలో H.B. కోర్సు వరకు చేశారు. ఆ రోజులలో కోర్సు చేస్తున్నప్పుడు ఉన్న వర్కింగ్ స్థితి రోజంతా ఉంటున్నట్లు తెలుసుకొన్నారు. ఒకసారి నమస్కారము రావడము అంటే ఏమిటో నాకు తెలియలేదే అనుకొన్నారట. ఈ యోగము చేయు వారు ప్రార్థన చదివి శరీరములో జరుగుచున్న వర్కింగ్‌ను గమనించుచుండ వలయును. ఆ సమయములో ఎటువంటి ఏకాగ్రతను అలవాటు చేసికొనరాదు. సామాన్యముగా శరీరము నందు ప్రకంపనలు, నడినెత్తిన ఏదో దారపడుచున్న అనుభూతితో గులగానున్నట్లు జరుగ వచ్చును. గమనించవలసిన సమయము సామాన్యముగా నలుబయి అయిదు నిముషములు, లేక నమస్కారము వచ్చువరకు. నమస్కారము రాలేదు. నరసింహము గారికి. కాని 45 నిమిషములు అయినంతనే నమస్కారము చేసి కండ్లు తెరువమని చెప్పినారు. నమస్కారము వచ్చుట అనగా ఏమో అనుకొన్నారట. అంతట 45 నిమిషముల సమయము

కాగానే మోకాళ్ళమీద పెట్టుకున్న చేతులు అప్రయత్నముగా పైకి లేచి తన ప్రమేయము లేకయే నమస్కరించినవి. తరువాత మళ్ళీ ఆ అనుభవము వారికి రాలేదు. ఏప్రిల్ మాసములో కుంభకోణము వెళ్ళారు. P.N.గారి టెస్ట్ రిపోర్టు అప్పుడు తీశారు. సామాన్యముగా యోగము నందు ప్రవేశించు సమయములోనే టెస్ట్ రిపోర్టు తీసి ఆ తరువాత గాని యోగములో చేర్చుకొనరు. కాని PN గారి టెస్ట్ రిపోర్టు వారు యోగములో చేరిన తరువాత ఏప్రిల్ నెలలోగాని తీయలేదు. ఆ తరువాత తిరిగి మద్రాసు వచ్చారు. మే నెలలో “ఇ” కోర్సు చేశారు.

“ఆరి” కోర్సు మొదలు పెట్టారు. ఆ రోజున తల మీద టోపీ పెట్టినట్లు అక్కడ నుండి వెన్నుపూసలోకి ఏదో బొట్లు బొట్లుగా క్రిందికి దిగినట్లు అనుభూతి కల్గింది. ‘ఆరి’ కోర్సు పూర్తిచేసి పందొమ్మిది జూన్ నుండి ‘సింపుల్’ కోర్సు మొదలు పెట్టారు. సెప్టెంబరు 16వ తారీఖున కుంభకోణము వెళ్ళారు. ట్రిపుల్‌టేషన్ కోర్సు చేశారు. ‘సైట్’ ఎడ్జెస్టుమెంట్స్ చేశారు. అందులో వారికి ఏమి కన్పించలేదు. “అయినా ఫరవాలేదు. అందరికి అనుభవాలు రావు, రాకపోయినంత మాత్రాన వర్కింగ్ లేదని అర్థము కాదు. కోర్సు చేస్తే మీకు అనుభూతి కల్గినా కలుగకపోయినా వారికి జరుగవలసిన వర్కింగ్ జరిగి తీరుతుంది. మీరేమి విచారించకండి” అని చెప్పారు మాస్టరు గారు. డిశంబరు పదహారవ తారీఖుతో సింపుల్ కోర్సు పూర్తయింది.



C.V.V. (Journal).p65 Shreesai Graphics Finals 14



మాస్టరుగారి ఇంటికెదురుగానున్న తోటలో యోగాస్కూలు నడిచింది. ఆ తోటలో మీడియములతో మాస్టరుగారు. ప్రస్తుతము కుంభకోణము యోగాస్కూలు ఆ తోటలో ఒక భాగము మాత్రమే. ప్రస్తుతమున్న యోగాస్కూలులో చెప్పులస్టాండు ప్రక్కనున్నచోటులో ఒక పెంకులు గది ఉండేది. అదే ప్రభాకరశాస్త్రిగారు “ప్రజ్ఞా ప్రభాకరము”లో వ్రాసిన యోగా హాలు

# జనరల్ కాల్

మాస్టరుగారు ప్రతి సంవత్సరము రెండు సార్లు మీడియముల నందరిని సమావేశపరుస్తారు. అటువంటి సమావేశములను జనరల్ కాల్ అంటారు. ఆ సమయములో మీడియముల సాధన రీతిని గమనిస్తారు. వారి వికాసము ననుసరించి తరువాత వారు చేయవలసిన కోర్సుల్ని ఇస్తారు. అచ్చటనే తమ సమక్షములో చేయవలసిన కోర్సుల్ని చేయిస్తారు. అటువంటి అయిదవ జనరల్ కాల్ 24 డిశంబరు 1914 మొదలవుతుంది గనుక రావలసినదిగా ఆదేశము వచ్చినందువలన PN గారు 22వ తేదీన బయలుదేరి కుంభ కోణము వెళ్ళారు. వారు వెళ్ళునపుడు వారి భార్య శ్రీమతి సత్యమ్మ గారిని కూడా వెంట పెట్టుకొని వెళ్ళేవారు. సత్యమ్మగారు యోగ సాధన చేయనప్పటికి వారు అచ్చటనే ఉండి మీడియములు చేయుచున్న సాధనను గమనిస్తూ ఉండేవారు. తోటలోనే ఒక మూల వంటచేసి పెడుతూ, జరుగుతున్న దానిని చూస్తుండేవారు. సమావేశ సమయములో ఊరిలోనున్న అనుభవము గడించిన మీడియములకు కొన్ని కొన్ని పనులను పురమాయించేవారు. మాస్టరుగారు, ఎవరి పనులు వారు సక్రమముగా నిర్వహించకపోతే సహించేవారు కారు. గ్రామాంతరముల నుండి వచ్చిన మీడియముల చేత కోర్సులు చేయించడము, కొత్తవారి



C.V.V. (Journal).p65 Shreesai Graphics Finals 15

టెస్ట్ రిపోర్టు తయారు చేయడము, వారి అవసరాలు విచారించి వారికి కావలసిన సదుపాయములు చేయడము, ఇలాంటివి. ఆ విధముగా విధుల నిర్వహణ చేసినవారికి కొంత పారితోషికము గూడా ఇచ్చెడివారు. వసతికి మెస్ ఏర్పాటు చేసేవారు. మరల ఆ ఖర్చు వారి వద్ద వసూలు చేసేవారు. ఇవ్వవలసిన వారి వద్ద డబ్బు లేకపోతే వారి పేరు ఖర్చు వ్రాసుకొని ఇంటికి వెళ్ళగానే పంపవలెనని ఆదేశించేవారు. మీడియములకు తదుపరి కోర్సులు ఇచ్చేందుకు టెస్ట్ రిపోర్టు తయారు చేయించేవారు. అంతకుముందు వారు చేసిన కోర్సుల ఫలితాలు ఆ రిపోర్టులో కనిపించని యెడల తదుపరి కోర్సులను ఇచ్చేవారు కారు. జనరల్ కాల్‌కు రాని మీడియములను సస్పెండు చేసేవారు. అటువంటి వారు మరల యోగము నందు చేరవలయుననిన వారు నూతనముగా విధించబడిన నిబంధనలకు లోబడి చేరవలసి ఉంటుందని స్పష్టం చేశారు. 11-1-15న ఒక పాప మెడలో ఒక నెక్లెసు పెట్టుకొని వీధిలోకి వెళ్ళింది. దాని కొక్కెము సరిగా తగిలించనందున అది జారి బజారులో పడిపోయింది. ఆ దారిన పోయే ఒక విధవ స్త్రీ దానిని చూచి తీసుకొన్నది. జరిగిన దానినంతటిని S.V.R. అనే ఒక మీడియము "సైట్"లో గమనించారు. కాని ఆ విషయాన్ని సొమ్ముపోయిన వారికి చెప్పవద్దని మాస్టరుగారు ఆదేశించారు. ఆ విధంగా చెప్పినందువల్ల చాలా సాధక

బాధకాలు ఉన్నాయి, సొమ్ము పోయిన వారు, తీసుకొన్న వారు కొట్లాడుకొనవచ్చును. ఇక ముందు ఎటువంటి విషయములు జరిగినా ప్రతివారు వచ్చి జరిగిన దానిని "సైట్"లో చూచి చెప్పమని వేధించవచ్చును. అప్పటికి ఉన్న మీడియముల నందరిని వారి వారి జాతక చక్రములను పంపమని ఆదేశించారు. క్రొత్తగా చేరు మీడియములు వారి దరఖాస్తులతో వారి జాతకచక్రములను జతచేయమన్నారు. మాస్టరుగారు, వారి ఆదేశములను డైరీలో వ్రాయగా వాటిని మహ దేవయ్యరు అను మీడియము వ్రాతపూర్వకముగా అందరకు తెలియచేసి అమలు పరచెడివారు.

## క్రొత్త నిబంధనలు

1. అడ్మిషన్ ఫీజు 15 రూపాయలకు పెంచారు.
2. ప్రతి మీడియము రూపాయికి తక్కువ కాకుండా వారి శక్తి ననుసరించి యోగాస్కూలు నిర్వహణకు గాను పంపవలసి ఉంటుంది.
3. ప్రతిరోజు ఉదయము సాయంత్రము ఖచ్చితముగా ఆరు గంటలకు ప్రార్థన చేసుకొనవలెను (వేరే విధముగా ఆదేశము లేకపోతే) ఆ విధముగా చేయలేనివారు ఉదయము సాయంత్రము 4-8 గంటలమధ్య కాలము. ఈ ప్రార్థన చేస్తునవచ్చును



C.V.V. (Journal).p65 Shreesai Graphics Finals 16

కాని అట్టి వారికి రెగ్యులర్‌గా చేయవలసిన కోర్సులు ఇవ్వరు. అట్టివారికి వారు చేసిన దానికి తగినట్లుగానే యోగసాధనలో వికాసము ఉంటుంది.

5. అన్ని రకాల రుగ్మతలు ఈ యోగములో చేరినవారికి నివారణ అవుతవని గ్యారంటీ ఏమిలేదు. అట్టిది వారి దృఢదీక్ష సంకల్పముతో గూడిన యోగసాధన మీద ఆధారపడి ఉంటుంది.
6. మీడియములు దృఢ సంకల్పము, దీక్షతో సాధన చేస్తామని ప్రమాణము చేసి ఆ తరువాత సాధన మొదలు పెట్టాలి.
7. ప్రార్థన సమయాలను, అనుభవాలను, ప్రార్థన చేయక తప్పిపోయిన వివరాలను ప్రతి పది లేక పదిహేను రోజుల కొకసారి మాస్టరుగారికి తెలియచేయ వలయును. అనగా వారు డైరీలు వ్రాసి పంపాలి.

## అయిదు నెలలు అంతకు ముందు నుండి సాధన చేయువారికి ఆదేశము

"మీకు అయిదు నెలల సమయము అయిపోయినది గనుక రెగ్యులరు కోర్సులు ఇవ్వబడును. కొత్తగా కోర్సులు ఇక్కడే తీసుకుని మొదలు పెట్టవలెను. కనుక అట్టివారు వారి సాధక బాధకములను, లక్ష్య పెట్టక ఇక్కడకు వచ్చి

10 లేక 15 రోజులున్న మంచిది. ఆ విధముగా కానిచో తదుపరి ఉన్నత స్థితికి చేరుకొనడానికి చేయవలసిన కోర్సు తీసుకొనడానికి మళ్ళీ మీరు ఒక సంవత్సరము ఆగవలసి ఉంటుంది."

## మద్రాసు మీడియములకు సూచనలు

"నారాయణయ్యరును నా తరపున పని చేయమని నేను ఆదేశించినట్లు ఇందు మూలముగా మీకు తెలియచేయ దమైంది. కోర్సులు ఇవ్వడానికి, నా ఆదేశాలను మీకు తెలియ జెయ్యడానికి ఆయనకు అధికారము ఇవ్వడమైనది. కోర్సులు తీసుకొనవలసిన వారు ఆయన వద్ద తీసుకొనవచ్చును. మీరు చేయవలసిన టెంపరరీ అడ్జెస్టుమెంట్సు ఆయనకు తెలియచేయబడును. మీకు తెలియచేయవలసిన విషయములు ఏమైనా ఆయనకు తెలియచేయవచ్చును."

రుగ్మతల నివారణకు (treatments) కొందరు మీడియముల నెన్నిక చేశారు. వారిని బాచీలుగా విభజించారు.

సైట్ ఉన్నవారు, రోగుల, బ్రీతింగ్ నంబరు, యాస్ట్రల్ బాడిలను చూడగలరు. సైట్ లేనివారికి యాస్ట్రల్ బాడీని యాస్ట్రల్ బ్రీథింగ్‌ను, ఫిజికల్ బాడీని, ఫిజికల్ బ్రీథింగ్‌ను తెలుసుకొనగల స్థితిని కల్పించారు.

రుగ్మతల నివారణకు అనుమతి పొందనివారు ఆ విధముగా చేస్తే ఆరు నెలలు స్కూలు నుండి బహిష్కరించారు.



C.V.V. (Journal).p65 Shreesai Graphics Finals 17

బంధువర్గములో ఎవరికైనా, మరీ ముఖ్యము, అవసరము అయిన ఎడల ట్రీట్ చేయవచ్చును.

అనారోగ్యముగా నున్నవారు రుగ్మత నివారణకు అనర్హులు. గ్రామములోని మీడియములకే మొదట రుగ్మత నివారణకు అనుమతి నిచ్చారు. గాని కొన్ని రోజుల పరిశీలనానంతరము గ్రామాంతరములోని మీడియములు గూడా రుగ్మతల నివారణకు అనుమతింపబడుదురని తెలియచేశారు. రుగ్మత నివారణకు అనుమతింపబడిన మీడియములు సాయంత్రపు ప్రార్థన చేసికోనవసరము లేదు.

సర్వము సమర్పించి, శరణాగతి పొందిన సాధకులకు, ఈ నూతన యోగమార్గ నిర్మాత (The Direct Line Origin) రక్షణ కల్పిస్తుంది. పది సంవత్సరముల సాధన అనుభవము కలవారు మాస్టరుగారి కరుణ ప్రసారము చేయగల స్థితిపొంది, రుగ్మతల నివారణ చేయగల శక్తి గలిగి, అన్ని విధముల ఉత్తమ స్థితి పొందుతారు. వారు ఆత్మ గౌరవమును, లాభ నష్టములను బేరీజు వేసుకొనక మాస్టరుగారి ఆజ్ఞలను పాటించవలసి ఉంటుంది.

## రుగ్మతల నివారణ

1915 నవంబరు 12వ తేదీ నుండి అన్ని కోర్సులు చేయడము ఆపి వేయమన్నారు. యోగనివారణ చేయడము యోగాభ్యాసములో భాగంగా కొంతకాలము చేయించారు. దానికి గాను 60 చికిత్సా మంత్రాలను యోగసాధనలో

కోర్సులలాగా ప్రవేశపెట్టారు. వాటిని "బ్రీతింగ్" అని అంటారు. మానవ శరీరములో 64 కేంద్రములున్నవని ఆ కేంద్రములలో ప్రాణశక్తి పనిచేయుచున్నందు వలన ఈ శరీరము ఆరోగ్యముగా మనగల్గుచున్నది. ఏ కేంద్రములోనైనా ప్రాణశక్తి సరిగా ప్రసరించనందు వలన శారీరకముగా సుస్తి ఏర్పడుచున్నది. ఆ కేంద్రమునకు కావలసిన ప్రాణశక్తిని సరఫరా చేసిన యెడల శరీరము స్వస్తత చేకూరుతుంది. కొందరు మీడియములకు మాస్టరుగారు అటువంటి ప్రాణశక్తిని సరఫరా చేయగల శక్తిని ఇచ్చారు. 60 కేంద్రములకు 60 నంబర్లు ఇచ్చి అచట ప్రాణశక్తి ఎట్లా పనిచేస్తున్నది ఆ విధముగా పని చేయనందువలన ఎటువంటి సుస్తి శరీరమునకు వచ్చునది వ్రాసి వుంచారు. వాటిని బ్రీతింగ్ నేమ్స్ అంటారు. రోగ నివారణ చేయుటకు అధికారము పొందిన మీడియములు తమకు గల "సైట్" (Sight) పవరుతో రోగికి ఏ బ్రీతింగ్ లోపించినది చూచి తెలుసుకొని, వారికి ఆ కేంద్రమునకు సంబంధించిన "బ్రీతింగ్ నేమ్"తో ట్రీట్ చేసి స్వస్తత చేకూర్చగల తర్ఫీదును పొందారు. ఆ విధముగా అనుమతి పొందిన వారినందరిని 12-11-15 నుండి అన్ని కోర్సులను చేయడము ఆపివేయవలసినదిగా ఆదేశించారు. వారందరును, అనారోగ్యము పాలైన వారి నెవరినైన, ఈ



C.V.V. (Journal).p65 Shreesai Graphics Finals 18

చికిత్స విధానముతో వారికి రోగనివారణ చేయవలసినదిగా ఆదేశించారు. ఆ విధానమును 12-11-15 నుండి 23-4-1916 వరకు కొనసాగించారు. ఆ తరువాత ఆ విధానమును నిలిపివేసి ఎవరైనా సుస్తీ చేసినవారు వచ్చినట్లయితే వారిని ప్రతిరోజు సాయంకాలము 7 గంటలకు మీడియముల ప్రక్కన కూర్చుని తమ శరీరములోని అస్వస్తతను తొలగించి ఆరోగ్యమును ప్రసాదించవలసినదిగా ప్రార్థన చేసుకొమ్మన్నారు. (12-11-15 నుండి 23-4-16 వరకు మీడియములను రోగుల ఇంటికి వెళ్ళి ట్రీట్ చేయమన్నారు.) ఆ విధముగా చేసిన తరువాత ఆ బ్రీతింగ్‌లను కోర్సుల రూపములో నిర్ణీతకాలము ప్రాక్టీసు చేయుమని ఆదేశించారు. రోగనివారణ చేయు మీడియములకును రోగులకు గూడా అనుసరించవలసిన నియమ నిబంధనలను తెలియచేశారు.

మే చివరి వారములో PN గారు జనరల్ కాల్‌కు కుంభకోణము వెళ్ళారు. హాలరు మరియు ఆస్ట్రల్ సపరేషన్. సైట్ ఎడ్జస్టుమెంట్సు చేశారు. కోర్సులు చేయు సమయంలో ఏ కారణము వలన గాని కోర్సు చేయుటకు అవకాశము లేని యెడల ఆ రోజు పరుండు సమయమున ఆ రోజున చేయవలసిన కోర్సు యొక్క వర్కింగ్ తన శరీరములో జరుపవలసినదిగా ప్రార్థించమని సూచించారు.

ఏప్రిల్ మాసములో P.N.గారి భార్య గర్భిణి. ఆ సమయంలో P.N. గారి బావమరిది శ్రీ అబ్బూరి జగన్నాధ దాసుగారి భార్య కూడా గర్భము ధరించి యున్నారు. వారికి చాలాకాలము నుండి గర్భము నిలువక విచ్ఛిత్తి జరుగుచున్నది. శ్రీ జగన్నాథ దాసుగారు ఈ నూతన యోగసాధకులు కాకపోయినప్పటికి తన భార్యను ఈ విధానంలో చికిత్స చేస్తే గర్భము నిలుస్తుందేమోనని ఆశించారు. ఆ విధముగా కోరిన మీదట రాధా అనే మీడియము "సైట్" అనుభవముతో P.N. గారి భార్య, వారి వదినగార్లకూ ఇద్దరకు ట్రీట్‌మెంటు ఇవ్వవచ్చునని P.N. గారికి కుమారుడు కలుగునని వారి బావమరిది భార్యకు గర్భము నిలుచునని చెప్పారు. ఆ విధముగానే ట్రీట్‌మెంటు ఇచ్చారు. రెండు మారులు జగన్నాథ దాసుగారి భార్య విషయంలో గర్భస్రావ సూచనలు కన్పించగా మాస్టరుగారికి టెలిగ్రాము ఇవ్వడము వారు "అడెస్టెడ్" అని సమాధానము ఇవ్వడము జరిగి, సుఖప్రసవమై, స్త్రీ శిశువును కన్నారు. (వారి పేరే సుబ్బమ్మ గారు. ప్రస్తుతము P.N.గారి భార్య సత్యమ్మ గారి వద్ద ఉంటూ వారి సంరక్షణ చేస్తూ ఉన్నారు.) కాని P.N. గారి భార్య విషయంలో రాధా సైట్‌లో చెప్పిన విధముగా జరుగలేదు. P.N. గారు వారి భార్యను ఏ డాక్టరుకు



C.V.V. (Journal).p65 Shreesai Graphics Finals 19

చూపలేదు. యోగ విధాన మందు వారికి గల నమ్మకము అటువంటిది. రాధ చివరి వరకు భయములేదు అని చెప్తున్నారు. ట్రీట్‌మెంటు జరుగుచున్నది. 4-8-15న సాయంత్రము ఆరు గంటలకు నొప్పులు ప్రారంభమయినవి. రాధా దగ్గరనే ఉండి ట్రీట్ చేస్తూనే ఉన్నారు. తెల్లవారుఝాము 3-30 గంటల వరకు ట్రీట్‌మెంటు జరుగుచునే ఉన్నది. ప్రసవము కాలేదు. నాలుగు గంటలకు మంత్రసాని పరిస్థితి ప్రమాదముగా నున్నదని చెప్పింది. అప్పుడు డాక్టరును తీసుకురావడానికి PN గారు అంగీకరించారు. ఎంత కాదన్నా జగన్నాథ దాసుగారు లేడీ డాక్టరు బెనెట్‌ను మాట్లాడి సిద్ధముగా ఉంచారు. PN గారు అంగీకరించగానే, కొద్ది నిముషములలో లేడిడాక్టరు ఇంటికి వచ్చింది. సమస్త సదుపాయములతో. జరిగిన ఆలస్యమునకు చివాట్లు పెట్టి మృత స్త్రీ శిశువును ఆయుధములతో తీయడము జరిగింది. చచ్చిన బిడ్డ అయినా రాధ చెప్పినట్లు మగబిడ్డ కాదు. జరిగిన దానికి PN గారిని బాధ్యులను చేసి అందరు వారిని దూషించారు. చివరకు పాలుపోసేవాడు గూడా అయ్య యోగం చేసి పిల్లను చంపాడన్నాడు. ఆయనను ఒక హంతకుడిలా చూచారు అంతా. జరిగినదాన్ని మాస్టరుగారికి తెలియచేశారు.

అదొక బీభత్స పరిస్థితి. "ఆందోళన దుఃఖాల సుడిగుండములో కొట్టుమిట్టాడుతున్నాను. మాస్టరుగారు నన్ను మరచిపోయినారా? నేను చేసిన ఏదైనా తప్పుకు ఈవిధంగా నన్ను శిక్షస్తున్నారా? నలుగురి దృష్టిలో నేను వెఱ్ఱివాడినైనాను. నా వంటి నిర్భాగ్యుడు ఈ భూమి మీద వుండడు. అన్ని ఆదర్శాలు చెల్లాచెదురు కాగా ఆశలు నిరాశలయ్యాయని" వ్రాసుకొన్నారు డైరీలో. ఐనా వారిలో మాస్టరుగారి మీద విశ్వాసము చెదరలేదు. ఈ సంక్షోభములో ఆదుకొమ్మని ఉత్తరం వ్రాశారు. ఆగస్టు ఎనిమిదవ తారీఖున మాస్టరుగారు మద్రాసు వచ్చారు. వెంట రాధ కూడా వచ్చారు. నారాయణయ్యరుగారి ఇంటిలో మకాం చేశారు. వారు ఎప్పుడు వచ్చినా నారాయణయ్యరుగారి ఇంట్లోనే ఉంటారు. PN గారిని పరామర్శించారు. అందరు మాస్టరుగారిని నిలదీశారు. ఈ విధంగా ఎందుకు జరిగిందని. బాధలో నరశింహంగారు విచారంగా ఉన్నారు. "నేనున్నాను కదయ్యా నరశింహం ఒక్కసారి నవ్వవా" అన్నారట మాస్టరూరు. PN గారిని సినిమాకు తీసుకొని పోయి ఓదార్చారు. ఒకసారి మాస్టరుగారిని మనింటికి తీసుకురానా అని PN గారు సత్యమ్మగారిని అడిగారు. ఇది మీ ఇల్లు మిమ్ములను ఎవరేం అంటారు తీసుకురండి



C.V.V. (Journal).p65 Shreesai Graphics Finals 20

అన్నారు. వారు వచ్చి అన్ని సర్దుకుంటాయి లెమ్మని ఓదార్చారు. అప్పుడే మాస్టరుగారు PN గారిని నారాయణయ్యరు గారిని ప్రక్కన కూర్చొని పెట్టుకొని వెనుక మా పిళ్ళై, రామచంద్రరావు, రాధ, నారాయణయ్యగారి వియ్యంకునితో ఒక ఫోటో కూడా తీయించుకున్నారు. మాస్టరు గారు తిరిగి కుంభకోణము వెళ్ళిపోయినారు. సెప్టెంబరు చివరికి ఎవరు ఎటువంటి కోర్సులు చేయవలదని ఆదేశము వచ్చింది. మాస్టరుగారి శరీరములో ఒక రకమైన వర్కింగ్ జరుగుతున్నదని, మీడియములు అంతా అన్ని కోర్సులు ఆపేసి మాస్టరుగారిలో జరుగు వర్కింగ్‌ను గమనిస్తూ ఉండవలసినదిగా ఆదేశించారు. మరల డిశంబరు కాల్‌కు చివరి వారములో కుంభకోణము వెళ్ళారు. దానిని పరస్పర సహకారముతో జరిగిన ఒక విశిష్టమయిన సమావేశముగా వ్రాసుకున్నారు డైరీలో. వచ్చిన మీడియములు అందరు వీడ్కోలు సమయములో మాస్టరుగారికి దండలు వేసి సాష్టాంగ నమస్కారములు చేశారు. సంగీత సభ జరిగింది. మాస్టరు గారు అందరిని ఆశీర్వదించారు. ఈ సందర్భములో ఒక విశేషము జరిగింది. అందరు మాస్టరు గారికి దండలు వేసి నమస్కరించే సమయములో ఒక ఆంధ్ర మీడియము (పేరు తెలియలేదు)

వెంకమ్మ గారి వద్దకు వెళ్ళి దండవేసి నమస్కరించారట. వెంకమ్మగారు పడిపోయారట. వెంటనే మాస్టరుగారు వచ్చి, ఆమెను స్వస్తతపరచి, ఆమె, ట్రాన్స్ మీడియము మాత్రమే ఆమెకు అంతకంటె ఎక్కువ స్థితి నేను కల్పించలేదు. ఇటువంటివి చేయరాదు అని మందలించారట. (ఈ విషయము అచ్చటనే ఉండి గమనిస్తున్న సత్యమ్మగారు చెప్పారు.)

ఫిబ్రవరి తొమ్మిది 1917 మాస్టరుగారు మద్రాసు వచ్చారు. చాలాకాలం ఉంటారని ముందే తెలిసింది. మామూలుగానే నారాయణయ్యగారి ఇంట్లోనే మకాం. ప్రతి సాయంకాలం అందరు అక్కడకు చేరేవారు. ఫిబ్రవరి 18వ తేదీ సాయంత్రం మాణిక్యం చెట్టియారుగారు మాస్టరుగారికి విందు చేశారు. అందరు అక్కడకు వెళ్ళి అక్కడే సాయంత్రం ప్రార్థన చేసుకొన్నారు. మాస్టరు గారు మద్రాసులో ఉన్న సమయంలో కూడా కొందరు కొత్త వారిని యోగంలో చేర్చుకొన్నారు. ఏప్రిల్ పదకొండవ తారీఖున మాస్టరుగారు తిరిగి కుంభకోణము వెళ్ళారు. ఈ మధ్యలో మార్చి 14 నుండి 16 వరకు కంచిలో ఉన్నారు. మే మాసాంతానికి, జూన్ సమావేశమునకు PN గారు కుంభకోణం వెళ్ళారు. ఆ సమావేశములో జూన్ ఒకటవ తేదీ నుండి థర్టీన్ ప్లానిటరి



C.V.V. (Journal).p65 Shreesai Graphics Finals 21

పోర్సెస్ కోర్సు చేశారు. ప్రతి ఆదివారము చేయమన్నారు. కొందరు మీడియములకు పోయిన వస్తువులను కనుగొనుట, మనస్తత్వ పరిశీలన, మీడియములపై గ్రహగతుల వలన వచ్చిన మార్పులను పరిశీలించుట అను విషయాలలో తర్ఫీదు ఇచ్చారు. వాటిలో కొన్ని....

1) లాడ్జి నుండి దొంగలింపబడిన తాళము ఎచట నున్నదో కనుగొనుట

2) ఇతరుల జేబులలోనున్న వస్తువులను చూచుట

3) భూమిలో పెట్టిన విత్తనములు వికసించు విధానమును గమనించుట

4) మరొక గదిలో బంధింపబడిన మనిషిని చూచుట

5) స్వశరీర భాగములను పరిశీలించుట

6) స్వంత ఆస్ట్రల్‌ను చూచుట

7) కవరులో పెట్టిన కాగితముపై ఏమి వ్రాసి ఉన్నది తెలిసి కొనుట

జూలై, ఆగష్టు నెలలలో రెండుసార్లు మాస్టరుగారు మద్రాసు వచ్చారు. సైదాపేటలోని ఒక ఇంట మాస్టరుగారికి విందు జరిగింది. అందరు వెళ్ళారు. మద్రాసులో నున్న సమయంలో మాస్టరుగారు యోగా నోట్సులోనున్న కొన్ని విషయములపై ఉపన్యసించారు. (మాస్టరుగారి నోట్సు

వ్రాయాలంటే ఈ పుస్తకములో మొత్తము మాస్టరుగారి నోట్సు వ్రాయవలసి వస్తుంది. నోట్సును డి.నారాయణరావుగారు తెనుగు చేసియున్నారు. దానిని సత్యయోగము, అను పేరిట ప్రచురించారు.) అందరిని మిక్కిలి భక్తిశ్రద్ధలతో సాధన చేయమని వారి వారి భక్తిశ్రద్ధల ననుసరించి వారు అభివృద్ధి చెందుతారని చెప్పారు.

సెప్టెంబరులో మాస్టర్స్ ఓన్ అడ్జెస్టుమెంట్సు చేయవలసి నదిగా అందరికి ఆదేశము వచ్చింది. అది చేయవలసిన పద్ధతి తెలియచేశారు. మొదటి వెయ్యి పూర్తయిన పిదప మరల ఆదేశము వచ్చేవరకు వేచి యుండి ఆ పిదప రెండవ వెయ్యి చేయవలెనని స్పష్టంగా చెప్పారు. ఈ మధ్య విరామ కాలములో ప్రోగ్రాం ఆఫ్ సెవెన్ అడ్జెస్టుమెంట్సు మరియు థర్టీన్ ప్లానెటరి ఫోర్సెస్ చేయమన్నారు. 1917 సెప్టెంబరు తొమ్మిదవ తేదీన 12000 మాస్టర్స్ ఓన్ అడ్జెస్టుమెంట్సు మొదలుపెట్టి విరామ సమయంలో విశ్రాంతి తీసుకొంటు 30-11-18 వచ్చేసరికి పూర్తి చేశారు.

ఈ సమయంలో PN గారు వారి డైరీలో ఈ విధంగా వ్రాసుకొన్నారు.

"దేనికొరకు ఆందోళన పడవద్దు. ఏమి జరిగినా అది దైవదత్తమనే అనుకో. వారికి సర్వము సమర్పించి ఉత్తమ జీవితాన్ని ప్రసాదించమని కోరిన తరువాత అంతా ఆయన దయ. ఆయనదే బాధ్యత. నీ విధి నిన్ను ఇంకా ఇంకా వారికి సమర్పించుకోవడమే."



C.V.V. (Journal).p65 Shreesai Graphics Finals 22

"ఈ ప్రపంచంలో మంచి చెడు అని పిలిచే అన్నిటిపట్లా సమభావంతో జీవించడము నేర్చుకో. మంచి చెడు అనే ఈ రెండు గూడా "ఆది" పంచి ఇచ్చిన ప్రేమకు రూపాలే. ''ఆది'' మీద ఆధారపడడమే నిజమైన స్వాతంత్ర్యము. దాని నుండి విడబడటమంటే మృత్యువు తప్ప మరొకటి కాదు. ఆదిలో లీనమైన వ్యక్తికి అనంతమైన ఆనందము తప్ప దుఃఖానికి తావులేదు. ఆ విధంగా జీవించడము ద్వారా దానిని తెలుసుకో. "అదే" నీవు అంతకన్నా ఔన్నత్యము లేదు.

1918 జూలై నెలలో వారిని రాజమండ్రి బదిలీ చేసినట్లు తెలిసి చాలా నిరుత్సాహం చెందారు. ఆగస్టు రెండవ తారీఖున రిలీవ్ అయి తొమ్మిదవ తేదీన రాజమండ్రిలో జాయినయినారు.



**రాజమండ్రి ట్రైనింగ్ కాలేజి ప్రిన్సిపాల్‌గా పనిచేసినప్పటి ఫోటో. ఆ కాలేజీలో పనిచేసిన ప్రిన్సిపాల్స్ ఫోటోల వరుసలో నున్నది. మా బావ కీ॥శే॥ గంధం ఆంజనేయులు గారి (రాజమండ్రి సమాచారం పేపరు ఎడిటర్) సహాయంతో ఈ ఫోటో సంపాదించటం జరిగినది.**

PN గారి భార్య సత్యమ్మగారు రాజమండ్రిలో అక్టోబరు రెండవ తేదీన స్త్రీ శిశువును ప్రసవించారు. PN గారు జ్యోతిషశాస్త్రములో దిట్ట. ఈ పిల్ల బ్రతుకదని నామకరణము గూడా చేయలేదు. కూతురు పుట్టిన విషయము మాస్టరుగారికి తెలియచేశారు.

1919 ఏప్రిలో నెలలో కుంభకోణము వెళ్ళారు. అప్పుడు గాడ్స్ రెగ్యులేషన్స్, లగ్న అడ్జెస్టుమెంట్సు, మూన్ లీండింగ్ కోర్సు మూన్ డిశ్చార్జ్ కోర్సు చేశారు.

జూలై 17వ తేదీన వారి బిడ్డకు 102 డిగ్రీల జ్వరము వచ్చింది. ఆది న్యుమోనియాకి మారి 25వ తేదీన చనిపోయింది. "దుఃఖము వలన ప్రయోజనము ఏమిటి, పురుషుడుగా నిలువబడు. అప్పుడే మాస్టరు వౌతావు" అని ఊరడించుకొన్నారు. ఆగస్టు 23 నుండి కుంభకోణము వెళ్ళారు. 137 మంది మీడియములు హాజరయినారు. మార్సు రెగ్యులేషన్ ప్రాక్టీస్ మొదలయింది.

1920వ సంవత్సరము సమీపిస్తున్నది. అప్పటికి యోగారంభము చేసి 10 సంవత్సరములు పూర్తి అగును. మాస్టరు గారు యోగము ప్రారంభించినపుడు ఈ యోగము సాధన చేయవలసిన కాలము పది సంవత్సరములని, ఆ పిదప మీడియములు అందరు వారి కాంట్రాక్టు ప్రకారము మృత్యుంజయులు అగుదురని చెప్పి యున్నారు. మాస్టరుగారు



C.V.V. (Journal).p65 23 Finals Shreesai Graphics

యోగారంభ సమయమున చెప్పిన దానిని బట్టి వారికి మీడియములకు పది సంవత్సరముల కాంట్రాక్టు గలదు. పది సంవత్సరముల యోగసాధనానంతరము వారి శక్తులు ఏవిధముగా నుండునో ఈ క్రింది కాంట్రాక్టు నిబంధనలు తెలియజేయును.

1. అనంతమైన ప్రాణశక్తిని పొందుట.
2. జాగ్రదావస్తలోనే ప్రాణశక్తిని పొందుట.
3. నాశనము కాని ఈ శరీరములో, సదా ప్రాణశక్తిని నిల్పుట.
4. రూపము మారకుండా స్థిరత్వము పొందుట.
5. మృతజీవులను సశరీరులుగా గాని వేరే రూపములో గాని పిలిపించుట.
6. పూర్ణ జాగ్రదావస్తలో పూర్ణత్వ సిద్ధి పొందుట.

1920 సంవత్సరము మే 29వ తేదీకి యోగా రంభమయి పది సంవత్సరములు పూర్తి అగును. అప్పటికి యోగము సిద్ధించునని అందరు ఎదురు చూచుచున్నారు. మాస్టరుగారు ముందు పూర్ణస్థితిని, మృత్యుంజయత్వమును పొంది ఆ పిదప పది సంవత్సరముల అభ్యాసకాలము పూర్తి అయిన వారికి ఆ స్థితిని గల్గిస్తారని అనుకొంటున్నారు. మానవుడు మృత్యువును జయించి శాశ్వత మానవరూపము

భూమి మీద నిలిచే సమయము ఆసన్న మయినదని, అందువల్ల ఆ సమయములో తాను మాస్టరుగారి సమీపములో ఉండాలని PN గారు దీర్ఘకాలము సెలవు పెట్టారు. కుంభకోణము వెళ్ళి యోగాస్కూలు సమీపములో ఇల్లు తీసుకొని కాపరము పెట్టారు.

మూన్ రెగ్యులేషన్ అయిపోయింది. మార్సు రెగ్యులేషన్ మొదలయింది మాస్టరుగారు మీడియములను కావేరి నదిలో నడుము లోతు నీళ్ళలో ఉంచి తెల్లవారు ఝామున మూడు గంటలకు మార్సు లింక్ చేయించారు. (ఆ సమయంలో మార్స్ లింక్ చేయగానే ఇనుప చువ్వను వెన్నులో నుండి దించిన అనుభవము పొందానని మీడియము శ్రీ శంకరయ్యరు గారు ఒకానొక సందర్భములో నాతో ప్రస్థావించారు.)

మూన్ రెగ్యులేషన్ అయిపోయిన రాత్రి అందరు చీకటి గదిలో చేరి నిల్చుని ప్రార్థన చేశారు. మాస్టరుగారి ఈథరిక్ బాడీ తేజోరూపముతో కన్పిస్తుందని ఆశించారు, కాని జరుగలేదు. సమావేశము పూర్తయింది. అందరినీ, డైరీలను జాగ్రత్తగా వ్రాయమని చెప్పారు. తాయత్తులను ధరించవద్దని ఉంటే తీసివేయమన్నారు. "కష్టకాలంలో మానసిక అశాంతి సమయాలలో తమ నామమును రామ నామములాగా జపించవచ్చును" అన్నారు. ప్రతి శుక్రవారము "13 ప్లానెటరీ ఫోర్సెస్సు" ప్రతి మంగళవారము "ప్రోగ్రాం ఆఫ్ సెవెన్ అడ్జెస్టుమెంట్సు" చేయమన్నారు.



C.V.V. (Journal).p65 Shreesai Graphics Finals 24

PN గారు వారి భార్యను "నీవు యోగములో చేరనందు వల్లనే పిల్లలు పుట్టడము లేదు పుట్టినా నిల్వడము లేదు" అన్నారు. అందువల్ల పంతముతో సత్యమ్మగారు కూడా యోగంలో చేరారు. 17-4-20 వారికి ఇన్సియేషన్ ఇచ్చారు. అప్పటికి వారి వయస్సు $28^1/_2$ సంవత్సరములు. PN గారు కుంభకోణము వెళ్ళుసరికి అచ్చటనున్న వారు అందరు మూన్, మార్స్, బుధ, గురు చేసి శుక్ర రెగ్యులేషన్సు చేస్తున్నారు. PN గారిని ఆ కోర్సులన్ని చదివి పూర్తిచేసి మిగిలిన మీడియముతో కలవమని మాస్టరుగారు సూచించారు. 4-5-1920 వెళ్ళిపోయింది. అనుకున్న ప్రకారము ఏదీ జరుగలేదు. నవంబరు నెలలో మెరిడియన్ రెగ్యులేషన్సు, అవర్సు, డేస్, మినిట్సు, సెకండ్స్ రెగ్యులేషన్స్ చేశారు.

## "డెవలప్‌మెంటు"

మాస్టరుగారి స్థూలశరీరము శుద్ధ ప్రజ్ఞ (Higher Memory) లో సంధానము చేయబడుతుంది గనుక మీడియము లందరు రేపు ఉదయము రావలసినదిగా 2-1-21న ఆదేశించబడ్డారు. ఉదయము ఏడు గంటలకు మీడియము లందరు సమావేశమైనారు. పది గంటల వరకు ఏమి జరుగలేదు. అప్పుడు సత్యమ్మగారు ఈ క్రింది పాటను

వ్రాశారు. వారు భావోద్రేకముతో వ్రాసినదే గాని కవిత్వము వ్రాయు దక్షత గలవారు కారు.

చెలియలారా రారండి మనమొక వింతను చూచెదము

మాస్టరు యోగము ఏర్పడి నేటికి పుష్కరమై విలసిల్లె

ఇంతా మహనీయుని సభలో ఇందారము గూడి

అందరము భక్తితో కూడి హారతులిచ్చెదము

మృత్యువులేని ముక్తి పథంబును పొందగ జేసెడి పరమాత్మ

ధరలో నరుడై రూపము దాల్చెను సఖులారా రారండి.

అందరు దీనిని ఎగతాళిగా తీసుకొన్నారు గాని మాస్టరుగారు మాత్రము "గొప్ప అర్థముతో వ్రాసింది సత్యమ్మ" అన్నారట. 1921 జనవరి చివరి రోజులు. అప్పటికి PN గారు సెలవు పెట్టి చాలా రోజులైంది. వారి భార్యకు అనారోగ్యము, మళ్ళీ గర్భస్రావము, మానసిక ఆందోళన. "సర్వోత్కృష్టమైన పరమాత్మలైన మిమ్మే నమ్మి మీ ద్వారానే ఈ అస్తవ్యస్తమైన జీవితాన్నుండి విముక్తిని స్వేచ్ఛా స్వాతంత్ర్యాన్ని ఆశిస్తూ మీ అపారమైన కరుణ కొరకు నిరంతరము ప్రార్థిస్తున్నా"నని డైరీలో వ్రాసుకొన్నారు.



C.V.V. (Journal).p65 Shreesai Graphics Finals 25

సెలవుల అనంతరము మళ్ళీ రాజమండ్రి వేశారు. "నేను వెళ్ళ"నన్నారు. అయితే కుంభకోణము పోతారా అంటే అంగీకరించారు. కుంభకోణము బదిలీ అయిందని తెలిసి మాస్టరుగారు PN గారిని గట్టిగా కావలించుకొని తమ సంతోషాన్ని తెలియచేశారు. అప్పటికే వారిద్దరి మధ్య అనుబంధము బాగా బలపడింది. 25-7-21 PN గారు కుంభకోణం కాలేజీలో ఉద్యోగంలో చేరారు. ఏప్రిల్ నెలలో, జూలై నెలలో సమావేశాలు జరిగాయి. 16-12-21 నుండి సమావేశాలు జరిగాయి. హోలరు, వెండరు కోర్సులు చేశారు. ఇది 16వ జనరల్ కాల్. ఈ సమావేశము చాలా ముఖ్యమైనది. ఇది మాస్టరుగారు పిలచిన చివరి సమావేశము.

## చివరి సమావేశము

"ఇక మీదట మీరు ఈ విధముగా సమావేశములకు రానవసరముండదు. MTA నన్ను మరుగున ఉండమంటున్నారు. నేను స్వయముగా చేయవలసిన పనులు సర్దుబాట్లు కొన్ని ఉన్నవి. నేను వచ్చిన పని అయిపోయింది. నేను తెచ్చినదంతా మీకు పంచి పెట్టాను. చేయవలసినదంతా చేసాను. ఇక ఇక్కడ ఉండి నేను చేయవలసినదేమియును లేదు. ఇక ముందు మీరే వికాసము పొందుతారు. దానికి

ఎవరి సహాయము అవసరము లేదు. ఇంత వరకు నేను చేసిన దాని మూలముగా మీరు వికసించి పూర్ణ మానవులుగా తీర్చిదిద్దబడతారు. ఎవరి ఇంట్లో వారే సాధన చేసుకొని వికాసము పొందవలసి ఉంటుంది. మీ వికాసము మీ సాధన మీద ఆధారపడి ఉంటుంది. నేను మీలో విత్తనములను వేసియున్నాను. అవి పెరిగి పెద్దవయి ఫలములనిచ్చుట మీరు వాటిని పోషించు విధానము మీద ఆధారపడి ఉంటుంది. అనగా మీ వికాసము మీ స్వయంకృషి మీద ఆధారపడి ఉంటుందన్న మాట. మీరు, నేను చెప్పినవి మననము చేసుకొంటూ సాధన చేసుకొంటూ ఉండండి. సమయము వచ్చినపుడు ఎవరికి వారికే తెలుస్తుంది. అంతవరకు వేచి ఉండండి" అన్నారు.

అందరు అనుకొన్నది మాస్టరుగారు ఎవరికీ అందుబాటులో లేకుండా ఎక్కడో ఏదో చేస్తూ ఉంటారని. అప్పుడే PN గారు మాస్టరుగారిని వారి జ్ఞాపకార్థము వారి కోటు వకటి ఇమ్మన్నారట. "మీకు ఉన్న కోట్లను తీసివేసి కొత్త కోట్లు ఇద్దామనుకొంటుంటే నీవు ఏమిటి పాత కోటు ఇమ్మంటావు'' అని ఒక నల్ల కోటు ఇచ్చారట. (దురదృష్టవశాత్తు ఆ కోటు PN గారి తర్వాత భద్రపరుప బడలేదు)



C.V.V. (Journal).p65 Shreesai Graphics Finals 26

# అనుబంధము

PN గారు కుంభకోణములో ఉద్యోగములో చేరిన తరువాత వారిద్దరి మధ్య ఆత్మీయత బాగా బలపడింది. PN గారు కాలేజి నుండి సరాసరి యోగాస్కూలుకు వచ్చేవారట. అక్కడనే ఉండి రాత్రి తొమ్మిది గంటల తరువాత ఇంటికి వెళ్ళేవారు. వారు కాలేజి నుండి రావడము ఆలస్యమయితే "నరసింహము ఇంకా రాలేదే" అని మాస్టరుగారు ద్వారము పట్టుకొని నిల్చుండి ఎదురు చూచుచుండెడివారు. తామిరువురు గత ఏడు జన్మల నుండి ఇవే పేర్లతో గురుశిష్యులుగా జన్మిస్తున్నట్లు మాస్టరుగారు చెప్పారని PN గారు చెప్పారు. మాస్టరు గారికి యిష్టమైన వంటకాలు ఇంట్లో చేసినపుడల్లా వాటిని PN గారు తీసుకొని వెళ్ళి మాస్టరుగారి వద్ద కూర్చొని తినిపించేవారు. గుత్తి వంకాయ కూర, మీగడ, పెరుగు, మాస్టరు గారికి ఎక్కువ ఇష్టము. భోజనానంతరము ఆకులు ఈనలు తీసి తాంబూలము ఇచ్చేవారు. వెంకమ్మగారు PN గారిని మాస్టరుగారి చిన్న భార్య అని ఎగతాళి చేసేవారు. చివరి రోజులలో వారిద్దరి ఆత్మీయత అలా ఉండేది.

# స్థూలవిసర్జన

10–5–22 రాత్రి పది గంటలకు మాస్టరు గారికి ఎక్కిళ్ళు వచ్చినవి. ఇంటిలో ఎవరు లేరు. PN గారికి, వంటమనిషి వెళ్ళి చెప్పినది. వారు డాక్టరును పిలుచుకొని వచ్చారు. ఇంజక్షను చేస్తే మందు ఎక్కలేదు. మీరు ఏమైనా యోగము చేస్తున్నారా అని డాక్టరు అడిగారు. నా యోగము విషయము నీ కనవసరము నీ చేతనయినది చెయ్యి అన్నారు. డాక్టరు మందిచ్చి వెళ్ళిపోయినారు. మాస్టరుగారు మందును విసరి పారవేశారు. మాస్టరుగారు PN గారిని "ఇన్నాళ్ళు నీవు చేసినది ఇదేనా. డాక్టరు నన్ను ఆపగలడని అనుకొంటున్నావా" అన్నారు. "వారు వెళ్ళమంటే వెళ్ళాను. నాకు నమ్మకము లేక కాదు" అన్నారు. అందరు ఏదో వర్కింగ్ జరుగుతున్నది అనుకొన్నారు. జరుగుతున్నది వర్కింగే కాని అది ఎవరికీ తెలియగల స్థితి కాదు. ఎవరికీ తెలియకుండా డెవలప్‌మెంటు జరుగుచున్నది అనుకొంటున్నారు. మాస్టరుగారు చనిపోయి నట్లున్నారు. గంట తర్వాత కండ్లు తెరచి నవ్వారు. ఈలోగా అక్కడ ఉన్న మీడియములు ప్రార్థనలు చేస్తున్నారు. వెంకమ్మగారు MTA ను అడుగుతున్నారు. మాస్టరుగారు చనిపోయి మళ్ళీ బ్రతికారని అనుకొన్నారు. "బాగానే ఉంది మీ డెవలపుమెంటు" ఏమి



C.V.V. (Journal).p65 Shreesai Graphics Finals 27

పని ఇది అని వెంకమ్మగారు అన్నారు. "నేను చనిపోయినా తిరిగి రాగలనని ఇపుడు నీకు నమ్మకము ఏర్పడిందా" అన్నారు మాస్టరు గారు. పదకొండవ తేదీన మళ్ళీ గుండెలో నొప్పి వచ్చి తగ్గిపోయింది. PN గారి డైరీలో పది, పదకొండవ తేదీలలో "మాస్టరుగారు మృత్యువును జయించార"ని వ్రాసుకొన్నారు.

## 12-5-22

మాస్టరుగారి జీవప్రజ్ఞ ఆదిలోని పూర్ణ శుద్ధ స్థానము నుండి వచ్చినది. అది మీన రాశిలో నిలుచున్నది. అచట నుండి మాస్టరు గారి స్థూలదేహములోకి ప్రవేశించుటకు ప్రయత్నం చేసినది. అందువలన మాస్టరు గారికి స్థూలప్రజ్ఞ స్థానమైన గుండెలో బాధ ఏర్పడినది. మీనా లెవెల్ నుండి త్రో అవుట్ చేయబడిన శుద్ధ ప్రజ్ఞ వలన మాస్టరు గారి స్థూలదేహములో గుండెపోటు ఏర్పడినది. మాస్టరుగారి స్థూలదేహము తట్టుకొనలేక పోయినది. మీనాలోని గాసియస్ స్టేజ్ నుండి వచ్చిన ప్రజ్ఞ ప్రకంపనల వలన మాస్టరు గారి స్థూలము చైతన్య రహితమయి మృత్యతుల్యమైనది. మాస్టరుగారి స్థూలము నుండి, అప్పటివరకు ఉన్న సాధారణ ప్రజ్ఞ విడిపోయినది. ఆ విధముగా 12–5–22 సాయంత్రము మూడు గంటలకు మాస్టరుగారు స్థూలము విసర్జించవలసిన పరిస్థితి ఏర్పడింది. ఆ సమయములో PN

గారు అక్కడ లేరు. డాక్టరును పిలవడానికి వెళ్ళారు. వెళ్ళబోయే ముందు అడిగారు మాస్టరుగారు PN గారిని "నీవు వచ్చేసరికి నేను లేకపోతే ఏం చేస్తావు" అని. సమాధానం చెప్పలేదు PN గారు. ఇంటిలోని వారి తృప్తికొరకు వెళ్ళారు. ఆ సమయములో మాస్టరుగారి కుమారులు ఎవరు గ్రామంలో లేరు. మరునాడు వారు గ్రామాంతరము నుండి వచ్చి దహన కార్యక్రమములు చేశారు. ఈలోగా పన్నెండవ తేదీ రాత్రి అంతా ప్రార్థనలు చేశారు. మాస్టరుగారు అంతకు ముందు రోజుల్లోలాగా తిరిగి జీవిస్తారేమోనని అంతా ఎదురు చూచారు. కాని అది జరుగలేదు. కావేరి నది ఒడ్డున దహనం చేశారు. ఆ రోజులలో మామూలుగా కావేరి నదిలో నీరు ఉండేది కాదు. ఆ రోజు వర్షం పడింది. వర్షం మూలంగా మాస్టరుగారి దేహం పూర్తిగా కాలనందున మరునాడు మళ్ళీ నిప్పంటించవలసి వచ్చింది. అకాల వర్షాలవల్ల కావేరికి వరదలు వచ్చి వారి చితాభస్మము పూర్తిగా అందులో కలిసి పోయింది.

## నిస్పృహ - ఓదార్పు

మాస్టరుగారి స్థూల విసర్జన PN గారికి అశనిపాత మయింది. ఆ దురదృష్ట సంఘటనను వారు ఇలా వ్రాసుకొన్నారు. ("Truth coun't stand on this wretched



C.V.V. (Journal).p65 Shreesai Graphics Finals 28

earth" End of all hope now to Earth) "సత్యము ఈ దౌర్భాగ్యపు భూమి మీద నిలువలేక పోయింది. ఇక ఈ భూమి బాగుపడే ఆశలేదు" ఈ నిస్పృహను తట్టుకొనలేక PN గారు మతి చలించి దేశాలమీద పోతారేమోనని భయపడ్డారు కుటుంబ సభ్యులు.




రెండు మూడు రోజులు ప్రార్థనలు మానేశారు. వెంకమ్మ గారు ట్రాన్స్ మీడియముగా కొంత విషయమును చెప్పగలిగారు. వారు చెప్పిన దానిని బట్టి జరిగినది, జరుగవలసిన దానికి నాందీగా చెప్పుకొని వారిలో వారు ఓదార్చుకొన్నారు. మళ్ళీ సాధన మొదలు పెట్టారు. 22-5-22 వెంకమ్మగారి యెదుట మాస్టరుగారి సూక్ష్మ శరీరము నిల్చున్నది. మామూలుగా మాట్లాడు పద్ధతిలోనే శబ్దములు వినిపించినవి. "నా సూక్ష్మశరీరము యొక్క పరిధి

స్థిరమయినది. మానవులకు స్థూల శరీరములాగానే నాకు ఈథరిక్ బాడి. నేను ఈ ఈథరిక్ బాడీతోనే కొనసాగుతాను. ఈ రూపానికి బరువు గాని మందముగాని లేదు కనుక ఇది సాధారణ దృష్టికి కనిపించదు, భయపడవద్దు. నేను ఇకముందు గూడా నిన్ను గైడ్ చేస్తూనే ఉంటాను. నేను అవసరమైనపుడు కన్పిస్తూనే ఉంటాను, కాని నీవుగా నన్ను చూడాలని ప్రయత్నము చేయవద్దు."

ఈ విధమైన ఓదార్పులతో మరల యోగసాధన మొదలైంది. అంతవరకు యోగాస్కూలుగా నడిచిన మాస్టరు గారి ఇంట్లో మీడియములకు ప్రవేశము లేకపోయినది, గృహ ఛిద్రముల వలన, మాస్టరుగారి కుటుంబ సభ్యులకు వెంకమ్మగారికి వచ్చిన మనస్పర్థల కారణముగా మీడియముల యోగసాధనకు PN గారి ఇల్లు కేంద్రమయినది. ఇంతవరకు మాస్టరుగారి ప్రత్యక్ష ఆదేశములతో సాధన చేసిన మీడియములకు మాస్టరు గారు స్థూలదేహములో లేనందువల్ల దిక్కుతోచని స్థితి ఏర్పడినది.

## ఎదురు తెన్నులు

ఏమీ తెలియని స్థితిలో, ఏమీ చేయుటకు పాలుపోని పరిస్థితితో కాక "భుజందరు" నాడీ గ్రంథము వెలుగులోకి వచ్చింది. NRBV అనే మీడియము వద్ద ఈ నాడీ గ్రంథము ఉంది. మాస్టరుగారు ఉన్న కాలంలో ఈ గ్రంథాన్ని వారి



C.V.V. (Journal).p65 Shreesai Graphics Finals 29

వద్దకు తీసుకొని వెళ్ళగా వారు "ఈ నాడీ గ్రంథములు కొన్ని వేల సంవత్సరముల క్రితము అప్పటి గ్రహగతుల ననుసరించి వ్రాసినవి. ఇప్పుడు మనము చేయు ఈ యోగసాధనవలన చాలా మార్పులు వచ్చినవి. ఆ గ్రంథములను వ్రాసిన ఋషులు మరల జన్మ ఎత్తి మన యోగములో చేరి ఈ యోగ సాధన చేయుచున్నారు గనుక అందులో చెప్పిన ప్రకారము జరుగదు. మీరు వాటిని నమ్మవద్దు. వాటి జోలికి వెళ్ళవద్దు" అన్నారు. మాస్టరుగారు కనుమరుగయిన పిదప అన్యమార్గము లేని మీడియములు ఆ నాడీ గ్రంథమును ఆశ్రయించారు. తదుపరి కార్యక్రమమును తెలుసుకొనేందుకు. మాస్టరుగారు తిరిగి స్థూలదేహంతో వస్తారని ఈ యోగసాధన పూర్తవుతుందని అందులో వున్నట్లు చెప్పబడింది. మాస్టరుగారు, రోజులలోనో, నెలలోనో, తిరిగి పూర్వపు దేహంతో తిరిగి వస్తారని అంతా ఆశించారు. ఎదురు చూచారు. దానికి కారణము లేకపోలేదు.

మాస్టరుగారి నిర్యాణ సమయంలో PN గారు వారి దగ్గర లేరు. చివరి ఘట్టంలో "ఏం జరిగింది వినడమేగాని వారికి తెలియదు. అచ్చట ఉన్నవారు చెప్పిన దానినిబట్టి మాస్టరుగారిని దగ్గరనున్న మీడియములు" మీరే ఇట్లా అయితే

మా గతి ఏమిటి'' అని అడిగారు. మాస్టరుగారు మామూలుగా సాధన సమయంలో కూర్చున్నట్లు కూర్చొని ఉన్నారు. గుండెపోటు వలన వెనుకకు ఒక మీడియము మీదికి వాలి చేరగలబడి ఉన్నారు. ఒక ప్రక్క వెంకమ్మగారు నన్ను మోసము చేయవద్దని బ్రతిమాలుతున్నారు. జరుగుచున్నదేమిటో ఎవరికి అర్థముగాక పోయినప్పటికి అది అంతిమ సమయమని అందరి మనసులలోనూ ఉన్నది. "చంద్ర" అను మీడియము తన మీద వాలి ఉన్న మాస్టరు గారిని ఉద్దేశించి "మా గతి ఏమిటి" అని అడిగారు. వెనుకకు చేరబడి ఉన్న మాస్టరుగారు ఒక చేతిని వెంకమ్మగారి చుట్టు వేసి, రెండవ చేతితో కొంచెముగా వెనుకకు తలత్రిప్పి "అభయ హస్త" ముద్రలాగా అరచేతిని చూపుచు "ఉందు" అన్నారు. దానికి అక్కడున్న ప్రతి వారు "ఉందు వస్తానని" మాస్టరుగారు అన్నట్లు అర్థం చెప్పుకున్నారు.

రెండవ కారణము మాస్టరుగారి భౌతిక కాయమును దహనము చేసిన సమయములో వర్షము వచ్చి పూర్తిగా దహనము జరుగలేదు. మరునాడు మరల నిప్పంటించవలసి వచ్చింది. ఆ సమయములో అకాలవర్షము మూలంగా కావేరికి వరదలు వచ్చి, వారి చితాభస్మము అందులో కొట్టుకొని పోయింది. ఒకప్పుడు మాస్టరుగారు



C.V.V. (Journal).p65 Shreesai Graphics Finals 30

చెప్పారట "శరీరములోని ఏ ఒక "కణము"నైనా నాశనము కాకుండా ఉంచగల్గితే, ఎప్పటికైనా అది యోగ శక్తిచే తన పూర్తి శరీరాన్ని తయారు చేసుకొనగలదు" అని. అందువలన మాస్టరుగారి శరీరములో ఏదైనా కొద్ది భాగము వరదలో కొట్టుకొనిపోయి ప్రకృతిలో ఎచ్చటైనా ఉండి మరల తన స్థలమును నిర్మించుకొని తిరిగి వచ్చునేమోనని (వార్తాపత్రికలలో ఒకసారి వార్త చూచాను. "మానవ శరీరములోని ఒక కణమును తీసికొని ముమ్మూర్తులా అటువంటి శరీరమునే నిర్మించు నవకాశమున్నదని")

మాస్టరుగారు తిరిగి వస్తారనే ఊహలకు నాడీ గ్రంథము నందలి విషయములు బాగా సహాయపడ్డాయి. PN గారు NRBV కి నెలకు 50 రూపాయలు ఇచ్చి ప్రతిరోజు తమ ఇంటి వద్ద ఈ నాడీగ్రంథ పఠనము ఏర్పాటు చేశారు. సాయంకాలమైన తరువాత మీడియములందరు PN గారింటిలో చేరి ఇదే కార్యక్రమము, ఇదే చర్చ, రాత్రి పొద్దుపోయే వరకు సాగేది. నిజముగా ఏమి వ్రాసి ఉన్నదో తెలిసికొనడానికి PN గారు తమిళ పండితుల వద్ద తమిళము చదువుకొని తమిళ పాండిత్యము సాధించారు. NRBV వద్ద ఆ నాడీ గ్రంథమున గల ముఖ్యమైన జాతకములు గల తాళపత్రములను కొన్నారు. (అవి ఇప్పటికీ మిగిలిన

గ్రంధములతో నా వద్ద భద్రముగా నున్నవి.) అందులో ఉన్నదానిని వ్రాసుకొని చదువుకొన్నారు. NRBV చెప్పిన దానిని బట్టి మాస్టరుగారు తిరిగి వచ్చువరకు యోగాస్కూలు నిర్వహణ బాధ్యత PN గారిదేనన్నారు. స్కూలు నిర్మించుటకు కొంత స్థలము కొన్నారు PN గారు.

## నిరాశ

12-6-22 మీడియములు కొందరు సమావేశమైనారు. 25-6-22 మాస్టరుగారు వస్తారని నాడి ప్రకారము ఆశించారు. జరుగలేదు. ఆ తర్వాత 10-7-22, 18-8-22 వారి రాకకై ఎదురు చూడడము, తప్పిపోవడము జరిగింది. ఆ రోజులలో PN గారి భార్య మాస్టరుగారి, తిరిగి రాకను మేలుకొలుపుగా ఊహిస్తూ, ఈ క్రింది పాటను వ్రాశారు. ఇప్పటికీ దానిని పాడుకొంటూనే ఉన్నారు.

మేలుకో పరమాత్మ సివివీ గురునాధ
తేజో వర్ణరూప మేలుకో
పుడమిలో శ్రీ కుప్పుసామి పుత్రుడవై
అవతరించిన మూర్తి మేలుకో
కుంభకోణమందు యోగా పూర్తిచేసి
దాగియున్న స్వామి మేలుకో
నిను గానలేకను భ్రమ జెంది యున్నాము



C.V.V. (Journal).p65 Shreesai Graphics Finals 31

ప్రేమ రూపనాధ మేలుకో
దాతవు నీవని దర్శించనుంటిమి
ధన్యులము మముజేయ మేలుకో
ధర్మము నెలనాటి తారకమై నీవు
ధైర్యమును మాకివ్వ మేలుకో
అభయ హస్తంబిచ్చి అమ్మను విడనాడ
అది ధర్మమా నీకు మేలుకో
అమ్మకుగానైన అనదలము మము
ఆదరింపగ వేగ మేలుకో
"భుసుండ"నకు నీవు చేసిన బోధయు
సత్యమై స్థాపింప మేలుకో
దీనులమము బ్రోవ దీక్ష చేసిన స్వామి
దీర్ఘ నిద్ర చాలు మేలుకో
శాపతాపములు శమియింప వేడితి
చాలయ్య ఇక నిద్ర మేలుకో
నీదు కరుణకై కాచియున్న మాకు
నిముషము లేళ్ళాయ మేలుకో
భూతలమందున భీతిని బోగొట్టి
భక్తులమముగావ మేలుకో
స్వాతి వానకు ముత్యపుజిప్పల రీతి

కాచియున్నామయ్య మేలుకో
శాంతస్వరూపుడ శరణాగతుల
సన్నుతులు గైకొన మేలుకో.

ఈ పాట ఆనాటి మీడియములు నిరాశ, నిస్పృహలతో ఎంత కుంగిపోయి ఉన్నారో తెలుపుతుంది. ఈ విధంగా రోజులు వెళ్ళి పోతున్నాయి.

సెప్టెంబరులో PN గారు ఈ విధంగా ఊరడించు కొన్నారు.

"తను ఆది రూపములో తిరిగి వచ్చినపుడు తనను గుర్తించగలుగు మానవుని తయారు చేయడానికి నాల్గవ కటాఫ్ లెవెల్ నుంచి ఈ భూమి మీదకు మానవ రూపములో స్వయంగా దిగివచ్చిన భగవంతుడు తప్ప మాస్టరుగారు మరెవరు కారు. అందువలన ఆందోళన అనవసరము. "మాస్టరుగారే పరబ్రహ్మము. అన్యులు కారు. MTA వేరుగాలేరు. పైనుండి M.T.A. రూపములో చెప్పు క్రింద C.V.V. రూపములో యోగసాధన చేస్తున్నారు. చేయిస్తున్నది చేస్తున్నది రెండూ వారే" అనే నిర్ణయానికొచ్చారు.

## ఇక రారు ఆ శరీరంతో

డిశంబరు 17వ తేదీ రాత్రి సమయం తొమ్మిది గంటలు. PN గారి భార్య మంచి నిద్రలో ఉన్నారు. "నరసింహం నరసింహం" అని పిలచినట్లు వినిపించింది PN గారికి.



ఎవరు అని అడిగారు. "నేను మాస్టర్ని గుర్తించలేదా. 585 రోజులు 1,2,3, క్వార్టర్లు పూర్తి అయింది. నాల్గవ క్వార్టరు నడుస్తున్నది" అనే మాటలు వారి భార్య పలికారు. ఆ వాక్యాలను ఆధారము చేసుకొని యోగము పరిపూర్తి చెంది మాస్టరుగారు తిరిగివచ్చు సమయాన్ని లెక్కలు గట్టి 1924వ సంవత్సరము జనవరి మూడవ తేదీగా నిర్ణయించారు. ఆ ఆశతో 3-1-24 వరకు రోజులు వెళ్ళిపోయాయి. ఆ రోజు గూడా మాస్టరుగారు రాలేదు. మళ్ళీ నిరుత్సాహం. ఉత్సాహం కల్గించడానికే వచ్చినట్లు PN గారి భార్యకు ఒక కల వచ్చింది. 9-8-24 మాస్టరుగారు కన్పించి రాబోయే ప్రమాదాలను నివారించడానికి గాను అందరు 12-1-25న సమావేశమై హారతినిచ్చి వారి "అభయ హస్తము మమ్ములను కాపాడవలసినదిగా" ప్రార్థన చేయమని చెప్పారు. 12-1-25 జరుపమని చెప్పిన సమావేశము 5వ క్వార్టరుకు నాందీ కావచ్చునని, మాస్టరుగారున్న 12 సంవత్సరములు మూడు క్వార్టర్లు అయితే 1926తో నాల్గవ క్వార్టరు పూర్తి అవుతుందని కాబట్టి ఐదవ క్వార్టరు మొదలైన 1926వ సంవత్సరములో ఎప్పుడైనా మాస్టరుగారు రావచ్చునని ఊహలల్లుకొన్నారు. మళ్ళీ నిరాశ చెందారు.



C.V.V. (Journal).p65 Shreesai Graphics Finals 32

ఈ ఆశనిరాశలు PN గారి ఆలోచనా ధోరణిలో మార్పు తెచ్చాయి. ఇంతవరకు మాస్టరుగారు అదే స్థూలదేహంతో తిరిగి వస్తారన్న ధోరణి మారిపోసాగింది.

NRBV చెప్పినట్లు మాస్టరుగారు లేని సమయంలో ఈ యోగాస్కూలు నిర్వహణ PN గారి మీద ఉంటుందని, వారు కుంభకోణంలోనే ఉంటారని, కొంత స్థలము కొని అందులో యోగా స్కూలు కట్టవలెనని ప్రయత్నాలు జరిగాయి. ఇంతలో 1931 జూలై నెలలో PN గారికి మదరాసు బదిలీ అయింది.

ఇంతవరకు PN గారు మాస్టరుగారితో ఉన్న అతి సాన్నిహిత్యం వల్ల మాస్టరరుగారి వ్యక్తిత్వానికే ఎక్కువ విలువ ఇచ్చారు. ఆ విధంగా వారు వ్యక్తి ఆరాధనా భావాన్ని అలవరచుకొన్నారు. ఇంకేమీ ఆలోచించలేదు. ఎప్పుడయితే మాస్టరుగారు స్థూలంగా కనుమరుగైనారో అప్పటినుండి వారి రాకకై ఎదురు చూచారు. అందుకు వారు మాస్టరుగారు అభ్యంతరం పెట్టిన నాడీగ్రంథంపైనే ఆధారపడ్డారు. ఎప్పుడయితే మాస్టరుగారు తిరిగి రాక, వారి ఆశలు అడియాశలు అయ్యాయో అప్పుడు PN గారిలోనున్న తార్కిక జ్ఞానం పరిశీలనా తత్వం బయటకు వచ్చి, వారికి వెలుగు చూపాయి. ఆ వెలుగులో PN గారు తమ వద్దనున్న మాస్టరుగారి డైరీలను నోట్సులను చదివారు. శోధించారు. ఒక నిశ్చితాభిప్రాయానికి వచ్చారు. C.V.V. అనే పేరుతోనున్న



C.V.V. (Journal).p65 Shreesai Graphics Finals 33

వారి రూపము కాదు, ముఖ్యము, వారి ఆశయం ముఖ్యం. ఏ ఆశయంతో ఈ యోగాన్ని ప్రారంభించడానికి వారు జన్మ తీసుకున్నారో ఆ ఆశయము ముఖ్యమైనది. ఆ ఆశయ సాధనకు మనము కృషి చేయాలి. ఆ యోగసిద్ధికి అనువైన కాలమేదో మాస్టరుగారే నిర్ణయించుకొంటారు. యోగసిద్ధి అనేది మీడియములు, తదుపరి వారు చేసిన కృషి మీద ఆధారపడి ఉంటుందని మాస్టరుగారు వారి చివరి సమావేశములో చెప్పే ఉన్నారు. అంతవరకు మాస్టరుగారు చూపిన మార్గంలో మన విద్యుక్త ధర్మాన్ని మనం నిర్వర్తించవలసి ఉంటుంది. ఆ సమయాన్ని నిర్ణయించవలసిన వారము మనము కాదు. అందుకు ఆందోళన పడవలసిన వారము మనము కాదు. ఈ యోగాన్ని ప్రారంభించిన ఆ ఆదిబ్రహ్మాయే యోగసిద్ధికి ప్రయత్నం చేస్తారు. అందుకు ఆందోళన పడవలసినది ఆయనే కాని మనము కాదు. మన విధిని మనము నిర్వర్తిస్తే మాస్టరుగారు విధిని వారు నిర్వహించడానికి మనము సహాయకారులము కాగలము. అందువలన మనము ఆందోళన మాని మాస్టరుగారికి అనవసరమైన ఆందోళన కల్గించకుండా ఉండవలెనని నిర్ణయించుకొన్నారు. M.T.A. చెప్పారు ఒకసారి. "సైన్యాధ్యక్షుడు యుద్ధాన్ని మధ్యలో ఆపడు. ఈ ప్రయత్నము మొదలుపెట్టింది ఆ ఆదిపరబ్రహ్మమే గనుక అది పూర్తి అవుతుందా కాదా అనే సంశయము

అనవసరము. కాని ఎప్పుడు అన్నది ఇపుడు చెప్ప వీలుకాదు."

మాస్టరుగారు అదే స్థూలదేహముతో తిరిగి వస్తారని ఆశతో ఎదురు చూడడము హాస్యాస్పదమని, మానవ పరిణామంలో తదుపరి స్థితిని కల్గించడానికి మానవ రూపములో వచ్చి ఇక్కడ చేయవలసినదంతా చేసి ఇక ఇక్కడ చేయవలసినది ఏమీ లేనందువల్ల తిరిగి వెళ్ళిపోయారని, తదుపరి కార్యక్రమమును సూక్ష్మరూపములో ఉంటూ పూర్తి చేస్తున్నారని, వారు అప్పుడప్పుడు కలలో కన్పించి ఉత్సాహపరుస్తున్నారని, వారి కృషి ఫలించి మానవుని రూపము స్థిరపడి తేజోమయ రూపము పొందుతాడని అంతవరకు వారు చూపిన మార్గంలో వారు ఆదేశించిన విధముగా సాధన చేస్తూ కాలము గడపాలని నిర్ణయించుకొన్నారు.

ఆ తరువాత వారు మద్రాసు ప్రెసిడెన్సి కళాశాలలో, ఆ తరువాత రాజమండ్రి ట్రైనింగ్ కాలేజి ప్రిన్సిపాలుగాను, పని చేశారు. వారికి మరల ఒక కుమార్తె జన్మించి నాలుగైదు సంవత్సరములు పెరిగి వారు రాజమండ్రిలో ఉండగా పోయింది. సంతానములేని తనకు ఇక సంపాదన అనవసరమని అయిదు సంవత్సరములు ముందుగా రిటైరయి మద్రాసులో ఇల్లు కట్టుకొని తమ శేష జీవితాన్ని



C.V.V. (Journal).p65 Shreesai Graphics Finals 34

మాస్టరుగారి శిష్యులకు ఆదర్శప్రాయంగా జీవించారు. మరే ఇతర వ్యాపకాలు వారు పెట్టుకొనలేదు. వారి తదుపరి జీవిత ధోరణిని సూచించే కొన్ని భావాలు ఇవి.

"మాస్టరుగారు వారి జీవితాన్ని మీడియములకు పంచి ఇచ్చారు. దానిని చివరివరకు విశ్వాసముతో పెంచి పోషించవలసిన బాధ్యత మీడియములమైన మనకందరికి ఉంది. దాని భావము అర్థం చేసుకోవడానికి ఇంకా పది సంవత్సరాలైనా పట్టవచ్చు. ఈ వేచి ఉండడములో ఎటువంటి పరిస్థితులలోను ఓర్పును కోల్పోరాదు. ఇప్పుడు మనలో ఉన్నది ఆయన జీవితమే. ఈ కోట్లాది మానవ రూపాలలో మిళితమై ఉన్న ఆత్మ తామేనని ఈ మీడియము లంతా పరిపక్వ సమయంలో గాని తెలుసుకొనలేరు."

"ఈ పవిత్రములైన మూడక్షరాలు, సాధనలో మీడియములను మాస్టరుగారితో ట్యూన్ చేస్తాయి. ఆ సమయంలో మాస్టరు గారు మీడియము ఒకటే అయి శరీరంలో కావలసిన మార్పులను చేయడాన్ని గమనించడమే సాధన." "మాస్టరుగారి నోట్సు తిరగేస్తుంటే అంతా అయోమయంగా ఉంది. నారాయణయ్యరు గారు కూడా మాస్టర్ నోట్సు చూచి చాలా Perturb అయినారు. ప్లానటరీ లీడింగ్ నోట్సు చదివాను ఏమిటో అంతా? మాస్టరుగారు ఎప్పుడు ఏవిధంగా Enlighten చేస్తారో? నా అనుమానాలు ఎప్పుడు తీరునో గదా?"

"నా భార్య చక్కగా ప్రాక్టీసు చేసుకొంటుంది. చాలా మంచి అనుభవాలు వస్తున్నాయి. మాస్టరుగారు అపనమ్మకస్తులలో నమ్మకము గలిగించి మళ్ళీ ఎట్లా లైనులోకి తెస్తున్నారో గదా?" "ధృవ" నాడీలో నా జాతక పత్రంలో మాస్టరుగారి యోగానికి సంబంధించిన ఆశ్చర్యకరమైన ఎన్నో నిజాలు ఉన్నప్పటికి యోగ పరిపూర్ణతకు సంబంధించిన వివరాలతో సహా నిత్య జీవిత అనుభవాలు పూర్తిగా తప్పిపోయినై."

"మాస్టరుగారు నన్ను పేరుపెట్టి పిలచినట్లు నా భార్య నన్ను పిలిచింది. కాని ఏమీ చెప్పలేదు. పూర్తి మగతలో ఉంది. తరువాత చెప్పింది. మాస్టరుగారు కన్పించారు ఏదో ఇంగ్లీషులో వ్రాసి చూపించారని. బహుశా Olidere three వివరణ అయి ఉండవచ్చు."

నిజమును తప్పక బయల్పరచు విషయముల దగ్గర నాడీ గ్రంథము తప్పి పోతున్నట్లు కన్పిస్తున్నది. అదీ ఆ పరబ్రహ్మ విషయంలో తప్పనిసరిగా జరుగుతున్నది. మాస్టరుగారు స్వయంగా చెప్పిన విషయాలను మించి నాడీ ఏమి చెప్పినా అది తప్పిపోవలసిందే. అంతర్గతముగా గాని బహిర్గతముగా గాని వారిని మనము ఎప్పుడు, ఎక్కడ, ఎట్లు తెలుసుకొంటాము అన్న విషయాన్ని వారు తెలియ చేయవలసిందే తప్ప మరెవరూ చెప్పలేరు. ఇది వారి మూడక్షరాలలో గాని ఒలిడియరు మూడవ ప్రార్థనలోగాని



C.V.V. (Journal).p65 Shreesai Graphics Finals 35

ఉండవచ్చు" మాస్టరుగారు తాము తోకచుక్క తోకలో ప్రపంచానికంతా కన్పిస్తామని, అప్పుడు వారితో పాటుగా అంతవరకు స్థూలము వదిలిన మీడియములంతా తిరిగి వస్తారని, ఆ విధంగా ఆ తోకచుక్కలో తాను ప్రపంచాని కంతకు కన్పించడం వల్ల ప్రపంచం మొత్తానికి ఈ యోగం గురించి తెలుస్తుందని అందువల్ల ఎటువంటి ఇతరములైన ప్రచారము ఈ యోగానికి అవసరము లేదని నోట్సులో వ్రాశారు. అందువల్ల మీడియము లందరు తోకచుక్క కొరకు ఎదురు చూస్తుండేవారు. PN గారు ఒక మంచి దూరదర్శినిని కాని ఎప్పుడూ ఇంటి డాబా మీద కూర్చొని ఆకాశాన్ని పరిశీలిస్తుండేవారు. వార్తలలో తోకచుక్కను గురించి వార్త ప్రపంచానికి తెలిసేసరికే వారు దానిని గూర్చి సహా మీడియములతో చర్చిస్తుండేవారు. ప్రతి ఆదివారము అవకాశమున్న మీడియములందరు కోడంబాకములో ఉన్న PN గారి ఇంట్లో సమావేశమవుతుండేవారు. మాస్టరుగారు చివర చేయించిన కోర్సు ఒలిడియరు రెగ్యులేషన్సు. ఆ కోర్సు చేయించిన తరువాత మరల కోర్సు ఇచ్చేవరకు మూడవ నంబరునే 6 గంటల ప్రార్థనగా చేయమన్నారు. తరువాత కోర్సు ఇవ్వకనే మాస్టరుగారు స్థూలం వదిలారు. అందువల్ల అందరు ప్రతిరోజు ఉదయం సాయంత్రము ఒలిడియరు మూడవ నంబరు ప్రార్థన జీవితాంతము ప్రాక్టీసు చేశారు. అందులోనే యోగ పరిపూర్తికి చెందిన రహస్యమున్నదని వారి నమ్మకము.

నా భార్యకల. మాస్టరుగారు చాలామంది మీడియముల మధ్య ఉన్నారు. చాలా పెద్ద సమావేశము. తాము, మీడియములుగా మారానని, లోకకళ్యాణం కొరకు మీడియముల నందరను డెవలపు చేయడం తమ పని అని, రాబోయే తమ పుట్టినరోజు వరకు యోగా వర్కింగు ఎక్కువగా ఉంటుందని, ఎటువంటి ఆందోళనా అవసరము లేదని చెప్పారు."

1950 ఆగస్టు 30 మాస్టరుగారి పుట్టినరోజు. నారాయణయ్యరు గారి ఇంట్లో వెంకటరంగంనాయుడు గారు, వి.వి. రమణారావుగారు, శంకరయ్యరుగారు, చెంచయ్యగారు, PN గారు సమావేశమైనారు. నారాయణయ్యరు గారి భార్యకు విజన్. (దృశ్యము చూస్తున్నట్లు అనుభవము) "మీడియములు అంతా మాస్టరుగారి అనేక రూపాల్లో కన్పించారు. చివరికి మాస్టరుగారి రూపము అతి చిన్నదయి మీడియముల రూపాల్లో కలిసిపోయింది. అక్కడ ఉన్న వారిని, లేనివారిని మీడియములు నందనరిని ఆశీర్వదించుతున్నట్లుగా మాస్టరుగారి రూపము నుండి వెలుగులు విరజిమ్మాయి."

"మాస్టరుగారు స్వయంగా నన్ను తమ నోటితో పిలిచినట్లు నా భార్య తెలిసీ తెలియని స్థితిలో నన్ను పేరు పెట్టి పిలిచింది. "నేను నిన్ను పిలుస్తున్నాను వింటున్నావా? నేనే పిలుస్తున్నానని నమ్ముతున్నావా అన్నారు." అవునన్నాను. మళ్ళీ సమాధానం లేదు."



C.V.V. (Journal).p65 Shreesai Graphics Finals 36

"నా భార్యకు మాస్టరుగారు కనిపించారు. ఈ రోజుతో ఆక్సిడియరు ట్రైనింగు పూర్తయింది. ఇకముందు నేను ఇచ్చిన మాట ప్రకారము మీలో పనిచేస్తాను. ఏ బాధలు లేని సుఖమయ జీవితాన్ని మీకు కల్గిస్తాను. ఈ రోజే నూతన జీవితానికి నాంది" అని చెప్పారు.

"రాత్రి తొమ్మిదయింది. మాస్టరుగారు నా భార్య ద్వారా నన్ను పేరుపెట్టి పిలచి ఇకముందు తాము మాతో మా శక్తుల (భార్యల) ద్వారా మాట్లాడుతామని, అన్ని సందేహాలు తీరుస్తామని ఇకముందు అంతా శుభమే అవుతుందని అనుకొన్నపుడల్లా వచ్చి మా సందేహాలు తీర్చి భయాలు పోగొడతామని చెప్పారు. అప్పుడు నా భార్య పూర్తిగా తెలివి తప్పి ఉంది."

"ఈ రోజు అల్పాచమానములో షుగరు లేదు. ఇంత అద్భుతమైన విషయము ఎలా జరిగిందా అని ఆశ్చర్యపడ్డాను. మాస్టరు గారు ఈ శరీరానికి ఇచ్చే రెక్టిఫికేషన్, ప్యూరిఫికేషన్‌లో ఇది ఒక భాగమేమో అనుకొన్నాను."

"కాదు నాలుగురోజుల తర్వాత మళ్ళీ కన్పించింది."

"రాత్రి పదిగంటలు. మాస్టరుగారు నా భార్య ద్వారా, "ఈ సంవత్సరము దీపావళి నుండి "డెవలప్‌మెంటు ఇయర్" అని మీడియములకు తమతో సరాసరి సంబంధాలు ఉంటాయని శారీరక మానసికమైన రెక్టిఫికేషన్స్ అన్ని జరుగుతాయని డిక్లేర్ చేశారు."

గత రెండు నెలలుగా చాలా మిస్టీరియస్‌గా ఎంత రహస్యంగా దాచిపెట్టినా నోట్ల రూపంలో ఉన్నా నా డబ్బు (PN గారి భార్య డబ్బు ప్రక్కనే ఉన్నా) పోతున్నది. పెట్టింది పూర్తిగా కాకుండా అందులో కొంత మాత్రమే పోతున్నది. అంతా వంద రూపాయలదాకా పోయింది. మళ్ళీ నిన్న 60 రూపాయలు. ఎందువల్ల? ఇది డెవలప్‌మెంట్ ఇయర్‌కి నిదర్శనమా? చిలక ప్రశ్న అడిగితే ఇంట్లోనే ఉంది మళ్ళీ దొరుకుతుందని వచ్చింది."

"త్వమే వాహం త్వమే వాహం
సివివి పతిః త్వంమమ
అన్యన్నాస్తిత్వమే వాసి
జీవన్ముక్తి ప్రదాయకః

"తొమ్మిదయింది. ఆవిడ పూర్తి మగతలో ఉంది. మాస్టరు గారు నన్ను తెలుగులో నీకేం కావాలని అడిగారు. నాలుగైదు సార్లు పిలిచి. నమస్కారం రాదు, వర్కింగ్ తెలియదు, తమరు మాయందున్నట్లు తెలియడము లేదు, అందరు మీడియములు డిమోరలైజ్ అవుతున్నారు. మాకేం కావాలో మీకు తెలియదా అన్నాను. నిశ్శబ్దము. సమాధానం లేదు."

## PN గారు ముచ్చటించిన కొన్ని విషయాలు

ఈ యోగ సాధకులు కొందరు రోగనివారణ చేయగల్గుచున్నారు కదా అది అందరకు ఎందుకు



C.V.V. (Journal).p65 Shreesai Graphics Finals 37

జరుగుటలేదు అని అడిగాను. రోగనివారణ శక్తికి యోగసాధనకు సంబంధము లేదు. ఈ యోగంలో రోగనివారణ ఒక భాగంగా కొన్నాళ్ళు మాస్టరుగారు మా చేత చేయించారు. అప్పుడు ఎవరు చేసినా పని చేసింది ఆ తర్వాత ఈ పద్ధతిని నిలిపివేశారు. వారు చేయమన్నపుడు ఇంటింటికి వెళ్ళి చేశాము. ఎవరైనా ఇపుడు చేస్తున్నారంటే అది వారి స్వశక్తి. యోగసాధనకు సంబంధము లేదు. యోగసాధన వలన అయితే ఎవరు చేసినా కావాలి. వారిలో ఉన్న ఒక విధమైన అయస్కాంత శక్తి వారికి అటువంటి సామర్థ్యాన్ని కలిగిస్తుంది. అంతే అన్నారు."

"ఎవరికో మాస్టరుగారు కన్పిస్తున్నారట" అని PN గారికి చెప్పాను ఏం కన్పిస్తే? ఏం లాభం? ఏ మొరిగింది వారికి? వంద రూపాయల నోటు నీకు చూపించి నా జేబులో పెట్టుకొని వెళ్ళిపోతే నీకేమైనా లాభమా? ఆ నోటు నీకిస్తే నీకు లాభం. అలాగే మాస్టరంత అయితే లాభం గాని చూస్తే ఏం లాభం? అన్నారు."

"ఒకసారి మాస్టరుగారి రికార్డు మీ దగ్గర ఉందట గదా అన్నాను. ఎవరన్నారు? ఉత్తదే. అని కొంచెమాగి ఐదవక్లాసు చదువుకొనేవాడికి M.A. క్లాసు పుస్తకాలతో 'ఏం పని' అన్నారు."

"శరీరములో ఏ భాగం ఎట్లా పనిచేస్తుందో మనకు తెలియదు. చనిపోయిన వారి శరీరాలను కోసి తెలిసికొంటున్న ప్రస్తుత విజ్ఞానము దాని జడస్థితిలో తెలిసికొంటున్నామే గాని అది పని చేస్తున్న తీరు సజీవ స్థితిలో తెలియదు. ఆ విధంగా తెలుసుకోవడము బ్రహ్మజ్ఞానము. అదే విద్య. బ్రహ్మజ్ఞానము పొందిన వానికి బ్రహ్మసృష్టి ఎలా జరుగుతున్నదో తెలుస్తుంది."

"నేను నీలోనే ఉన్నానన్నారు. నీలో నీవు చూచుకో నేను కన్పిస్తానన్నారు. నీవు నేను సమానమన్నారు, మాస్టరుగారు."

"భృక్తరహిత తారక రాజయోగ సిద్ధి పొందిన పిదప మన కేర్పడబోయే శరీరానికి రూపము ఉంటుంది గాని దాని లోపల ఎటువంటి పదార్థముండదు. అది తేజస్సుతో నిండి ఉంటుంది. అది సెల్యులాయిడ్ లాటిదన్నారు. కత్తితో పొడిస్తే దిగిపోతుందిగాని ఏమి కాదు. ఆ రూపాన్ని చూచి గుర్తించవచ్చు. ఆ స్థితిలో ఎన్ని జన్మలక్రితము రూపాన్నైనా చూపగలము. ఈ రూపానికున్న space నిలుస్తుంది గాని దానిలో ఉన్న మెటీరియల్ కాదు."

"ఎప్పుడైనా, మాస్టరుగారు మనతో మాట్లాడితే, దానిని ప్రక్కనున్నవారు విన్నపుడే అది నిజమవుతుంది. లేకపోతే దానిని ఫినామినా అంటారు.



C.V.V. (Journal).p65 Shreesai Graphics Finals 38

"మాస్టరుగారు 16 జనరల్ కాల్స్ పిలిచారు. చివరి సమావేశము తరువాత 100 రోజులు ఉన్నారు. అర్థం ఏమిటో. చివరిసారి ఇక నేను పిలవడము మీరు రావడము ఉండదు అన్నారు. అయితే యోగము సిద్ధించేది మీ సమక్షములో కాదా అని ఎవరో అడిగారు. నా సమక్షం అవసరము లేదు అన్నారు. ఎవరి ఇంటి దగ్గర వారు సాధన చేసుకోండి అన్నారు. నేనే మీ దగ్గర ఉంటాను అన్నారు.

"నేను స్వయముగా వచ్చి కన్పించినా మీరు నమ్మవద్దు" అన్నారు.

ఈ యోగం స్థాపించే ముందు మాస్టరుగారు ఎన్నో జన్మలు ఎత్తారు. ఈ విధంగా జన్మలు తీసుకొంటూ ఎప్పుడు పరిపక్వ దశ వస్తుందో వేచిచూస్తూ ఇప్పుడు, ఈ జన్మలో పరిపక్వ దశ వచ్చింది కనుక ఇప్పుడు ఈ యోగమును ప్రారంభించారు. తాను ముందు ఆ స్థితిని పొంది ఆ తరువాత మనకు ఆ స్థితిని కల్గిస్తామన్నారు. ఆ తరువాత మొత్తము మానవాళికి ఆ స్థితి గలుగుతుంది. బ్రహ్మాన్ని తెలుసుకొనడానికి మన శరీర పరిస్థితి అందుకు సిద్ధపడి ఉండాలి. గనుక ముందు ఆ కార్యమును సాధించాలి. రేడియో యంత్రమును తయారుచేసిన తరువాత దానిని ట్యూన్ (tune) చేసినప్పుడు పాడుతుంది. ట్యూన్ చేయకుండా

పాడమంటే పాడుతుందా. బ్రహ్మాన్ని తెలుసుకోవడానికి అనువుగా తయారయితే గాని మనము బ్రహ్మాన్ని తెలుసు కొనలేము.

"ఈ శరీరము మళ్ళీ దృఢంగా ముప్పయి ఏళ్ళ వానిలాగా తయారవుతుంది అన్నారు. మా పెద్దలంతా 70, 72 వయస్సుకే పోయినారు. ఇప్పుడు 82 నా వయసు. ఈ పదేళ్ళు నాకు మాస్టరుగారు ఇచ్చిందే. మాస్టరుగారు స్వయంగా రావాలని లేదు. ఎవరైనా అంత శక్తిగలిగి మాస్టరుగారిలాగా యోగమును నడిపిస్తే వారు తిరిగి వచ్చినట్లే.

"ఆ రోజు వారి కాలు ఆపరేషను జరిగింది. బాత్‌రూములో తగిలిన చిన్న దెబ్బ కాలు తీఇవేయవలసిన పరిస్థితి తెచ్చింది. వారు డయబెటిక్ అయినందువల్ల. PN గారంటే మాస్టరుగారికి అభిమానము మెండు, అని అన్నారు. అందుకని అడిగాను. అంత అభిమానము గదా మీరంటే మాస్టరుగారికి, ఈ మాత్రము మీ కాలు నయము జేయలేకపోయినారా అని. "మాస్టరుగారు యోగము పెట్టింది అందరి రోగాలు నయం చేయడానికి కాదు. ఈ యోగసాధనకు ఆశయం వేరే ఉంది. మన జీవితాలు గ్రహగతుల ననుసరించి కర్మశేషం ఆధారంగా నడుస్తాయి.



C.V.V. (Journal).p65 Shreesai Graphics Finals 39

యోగ పరిపూర్ణము చెంది పూర్ణత్వము మనకు సిద్ధించేవరకు మన కర్మ ననుసరించి గ్రహ ప్రభావములకు లోబడి జీవించవలసినదే. భృక్తరహిత తారక రాజయోగ సిద్ధిని పొందినపుడు మాత్రమే మనము స్వతంత్రముగా గ్రహప్రభావములకు లోబడక జీవింపగల్గుతాము. అంత వరకు మనము గ్రహ ప్రభావములకు తలవంచి జీవించవలసినదే మనకు ఈ బాధలు తప్పవు, అన్నారు."

మాస్టరుగారు నాకు కోరినన్నాళ్ళు జీవించగల వరమిచ్చారు అన్నారు. వారి కాలు ఆపరేషను అయింది. మోకాలు వరకు తీసి వేశారు. కళ్ళు బాగా కనిపించేవి కావు. భూతద్దము పట్టుకొని న్యూస్ పేపరు చదువుకొనేవారు. కన్ను కాలూ లేని ఈ అవిటి బ్రతుకెందునాకు అన్నారు. ఆ తర్వాత వారం రోజులైనా ఉన్నారో లేదో."

## నిర్యాణము

1967 మార్చిలో PN గారి కాలి బొటనవ్రేలికి బాత్‌రూములో చిన్న దెబ్బ తగిలి గీచుకుపోయింది. సత్యమ్మగారు కాలుకు ఏదో గీచుకుపోయిందని మైలుతుత్తము పెట్టానని చెప్పారు. నాలుగు రోజుల తరువాత ఆ బొటనవ్రేలు ముందు భాగము నల్లబడింది. ఏమిటో అనుకున్నాము. తెలియదు అది కుళ్ళడము అని. రెండు

రోజులలో బొటనవ్రేలు అంతా నల్లబడింది. సత్యమ్మగారి మేనకోడలు, కుమారుడు సాంబశివరావుగారు వచ్చి డాక్టరుకు చూపితే, అంతవరకు తీసివేయ వలెనన్నారు. ఆసుపత్రికి వెళ్ళి ఆపరేషను చేసే సమయానికి పాదములో సగభాగము తీసివేయవలసి వచ్చింది. ఆపరేషను తరువాత మళ్ళీ కొద్దిరోజులు పోయిన తరువాత మళ్ళీ కురుపు నయము కాక మళ్ళీ ఆపరేషను చేసి ఈ సారి మోకాలు వరకు తీసివేశారు. నయమయి ఇంటికొచ్చిన తరువాత వారికి కామెర్ల వ్యాధి వచ్చింది. దానితోనే వారు పోయారు.

ఆగస్టు 1967వ సంవత్సరము రెండవ తేదీన తెల్లవారి 5 గంటలకు P.N. గారు సత్యమ్మగారిని పిలచి మాస్టరుగారి దగ్గరకు వెడదాము పెట్టె బట్టలు సర్దుకో అన్నారు. అందుకు సత్యమ్మగారు తెలివి తెచ్చుకోండి ప్రయాణమేమిటి, స్వప్నమా అన్నారు. కాబోలునని వారు సమాధానము చెప్పారు. సాయంత్రము మూడు గంటలకు సత్యమ్మగారు PN గారిని అడిగారు "ఇన్ని కష్టాలు వచ్చినవి గదా ఇంకా మాస్టరు గారి మీద మీకు నమ్మకమేనా" అని. "ఈ లోకంలో ఏ మానవుడైనా వచ్చి ఇటువంటి యోగము ఇచ్చి ఉన్నాడా. నా శరీరము సగము కాల్తున్న సమయంలో అడిగినా నేను ఇదే సమాధానము చెప్తాను. 'వారి మీద నా



C.V.V. (Journal).p65 Shreesai Graphics Finals 40

నమ్మకము' చెదరదు అన్నారు. అప్పుడు సత్యమ్మగారు వారి రెండు చేతులు కలిపి పట్టుకొని నమస్కారము పెట్టించి "మీకు సేవ చేయడానికి మాస్టరుగారు నన్ను ఇంత కాలము ఉంచారు. వారు చెప్పిన ప్రకారమే చేశాను. ఇప్పుడు మాస్టరు గారు నరసింహాన్ని నా దగ్గరకు తీసికొనిపోయి నా పనులు కొన్ని చేయించుకొంటానంటున్నారు. నేను వారికి మిమ్ములను సంతోషముగా ఇస్తున్నాను. ఇకమీదట మీ బాధ్యత నాకు లేదు. నా బాధ్యత మీకు లేదు" అని అదుగో మాస్టరుగారి ఫొటో. నమస్కారము చేయండి "మాస్టరు C.V.V. నమస్కారము" అనండి. అంతే ఫొటో వైపు చూచి మాస్టరు C.V.V. నమస్కారము అన్నారు. వారి చేతులు రెండు పట్టుకొని వారి చేత నమస్కారము పెట్టించి, ఇక వారిని అక్కడ వదిలేసి సత్యమ్మగారు మేడమీదికి వెళ్ళి పోయారు. కొద్ది నిమిషాల తర్వాత, PN గారు, శత జయంతి నాడు అభినందించడానికి మాస్టరుగారి సన్నిధికి వెళ్ళారు. (4-8-67 మాస్టరుగారి శతజయంతి) PN ఒక నిజమైన యోగిగా, ఆదర్శయోగిగా, ఆదర్శ జీవితము గడిపి తాను కోరినప్పుడే స్థూలశరీరాన్ని విసర్జించి మాస్టరుగారి తదుపరి కార్యక్రమాన్ని కొనసాగిస్తున్నారు.

**మాస్టరు సీవీవీ నమస్కారము**

**Edited and Published by P.S.R.Sarma**
**For BRTR YOGA SAMACHARA KENDRAM, Tadepalli - 522 501.**

**Sponsored by YOGA SCHOOL, PIDUGURALLA.**